بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR
Qadian

www.akhbarbadr.in

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి: 10
సంచిక : 34-35
వార్షిక చందా 600/-రూ॥

21-28 ఆగష్టు 2025 క్రీ, శ.    21-28 జహూర్ 1404 హి, శ.
26 సఫర్ - 03 రబీఉల్ అవ్వల్ 1447 హి,ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یُرِیۡدُوۡنَ اَنۡ یُّطۡفِـُٔوۡا نُوۡرَ اللّٰہِ بِاَفۡوَاہِہِمۡ وَیَاۡبَی اللّٰہُ اِلَّاۤ اَنۡ یُّتِمَّ نُوۡرَہٗ وَلَوۡ کَرِہَ الۡکٰفِرُوۡنَ ﴿۳۲﴾

**అనువాదం:** వారు అల్లాహ్ తేజస్సును తమ నోటి ఊదులతో ఆర్పివేయాలని చూస్తుంటారు. మరియు అల్లాహ్ (అన్ని ఇతర పనులను) ఖండిస్తుంటాడు. అవిశ్వాసులు ఎంత అయిష్ట పడినప్పటికి అల్లాహ్ తన తేజస్సును పరిపూర్ణం చేయును. **(తౌబఅ:32)**

**అల్లాహ్ తాలా సాంప్రదాయం ఇలాగే ఉంటుంది. అంతిమ విజయం దేవుని దాసులకే లభిస్తుంది. హత్యాయత్నాలు జరిగాయి, మార్గభ్రష్టత్వపు ఆరోపణలు చేశారు, రకరకాల ఇబ్బందులకు గురి చేశారు. అవి ఏమియు కూడ దైవ ప్రవక్తకు ఎలాంటి నష్టాన్ని కల్గించలేదు.**

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

మానవున్ని నాశనం చేయునట్టి వాటిలో చెడు స్నేహం కూడ ఒకటి. చూడండి! అబూ జహల్ తనను తాను నాశనం చేసుకోవడమే కాకుండా, తన వద్దకు వచ్చి కూర్చునే వారిని కూడ నాశనం చేశాడు. అతని స్నేహం మరియు సమావేశాలలో అపహాస్యం, అవహేళనలు తప్ప మరేమి ఉండేవి కావు. పైగా అతడు **ఇన్న హాజ లషైఉన్ య్యురాద్** అనగా మియాఁ ఇదొక వ్యాపారం అని పలికేవాడు.

నేడు చూసి చెప్పండి! ఎవరినైతే వ్యాపారం, మోసం చేస్తున్నాడని హేళన చేయడం జరిగిందో నేటి ప్రపంచం మొత్తం వారి తేజస్సుయే ప్రకాశిస్తున్నదా? లేక మరొకరు ఎవరైనా ఉన్నారా?. అబూ జహల్ చనిపోయాడు. అతనిపై శాపములు తప్ప మరేమి లేకుండెను. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవాన్ని చూడండి!. రాత్రింభవళ్ళు నిజం చెప్పాలంటే అనుక్షణం దరూద్ పంపడం జరుగుతుంది. 99 కోట్ల మంది ముసల్మానులు వారి సేవకులుగా ఉన్నారు. ఒకవేళ అబూ జహల్ మరల వచ్చినచో, వచ్చి చూసినచో, ఎవరినైతే మక్కా విధులలో ఒంటరిగా నడుస్తుండగా చూడడం జరిగిందో, ఎవరినైతే బాధించడంలో అన్ని రకాల వ్యూహాలను అమలు చేయడం జరిగిందో, వారికి తోడుగా 99 కోట్ల జనాబ ఉండడాన్ని చూసినచో అతడు తప్పకుండా ఆశ్చర్యపోవును. పైగా ఆ దృశ్యమే అతడిని నాశనం చేయును. ఇది వారి ప్రవక్తుత్వానికి సత్య నిదర్శనం. ఒకవేళ అల్లాహ్ తాలా తోడుగా నిలువనిచో, ఇంతటి విజయం లభించేది కాదు. వారి (స) పట్ల శత్రుత్వం, వ్యతిరేకతతో కూడిన ఎన్నో వ్యూహాలను , ప్రయత్నాలను అమలు పర్చడం జరిగింది. అయినా కూడ చివరికి అవిశ్వాసులు అపజయాన్ని, అసఫలీకృతములనే చూడడం జరిగింది. నాటి ప్రారంభ కాలంలో దైవ ప్రవక్త (స)కు తోడుగా కొంత మంది మాత్రమే ఉండేవారు. ఇంతటి వైభవంతుడైన ఈ మహనీయుడు ఈ ప్రపంచంలో అవతరించునని, అన్ని రకాల వ్యతిరేకతలు, ఎత్తుగడల నుండి సురక్షితముగా బయటపడి, ఇంతటి విజయాన్ని సాధించునని ఎవరు ఆలోచించారు. కాని గుర్తుంచుకోండి. అల్లాహ్ తాలా సాంప్రదాయం ఇలాగే ఉంటుంది. అంతిమ విజయం దేవుని దాసులకే లభిస్తుంది. హత్యాయత్నాలు జరిగాయి, మార్గభ్రష్టత్వపు ఆరోపణలు చేశారు, రకరకాల ఇబ్బందులకు గురి చేశారు. అవి ఏమియు కూడ దైవ ప్రవక్తకు ఎలాంటి నష్టాన్ని కల్గించలేదు. అల్లాహ్ తాలా నిజం తెలిపాడు.

**యురీదూన లియుత్ఫిఊ నూరల్లాహి బిఅఫ్వాహిహిం వల్లాహు ముతిమ్ము నూరిహీ వలౌ కరిహల్ కాఫిరూన్ (సఫ్:9)**

ఈ దుష్ట అవిశ్వాసులు తమ నోటి ఊదులతో అల్లాహ్ తేజస్సును ఆర్పివేయాలని చూస్తున్నారు. కాని అవిశ్వాసులు ఎంత చెడుగా భావించిన కూడ అల్లాహ్ తాలా తన తేజస్సును పరిపూర్ణం చేయును.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 68-69, ఎడిషన్ 2018, ఖాదియాన్)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ అబుల్ అస్వద్ ఇలా ఉల్లేఖించారు. నేను మదీనాకు వచ్చాను. అప్పటికే అక్కడ ఒక విషగాలి వ్యాపించింది. ప్రజలు చాలా ధారుణంగా మరణిస్తున్నారు. నేను హజ్రత్ ఉమర్ రజి వద్ద కూర్చున్నాను. అంతలోనే ఒక జనాజ మా ముందు నుండి వెళ్ళినది. ఆ మృతుడిని ప్రశంసించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అతడికి వర్తించినది. అంతలోనే మరొక జనాజ మా ముందు నుండి వెళ్ళినది. ఆ మృతుడిని కూడ ప్రశంసించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అతడికి వర్తించినది. ఆ తరువాత మూడవ జనాజ మా ముందు నుండి వెళ్ళినది. అతనిని దూషించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు అతడికి వర్తించినది. అందుకు నేను ఓ అమీరుల్ మోమినీన్! ఈ వర్తించినది ఏమిటి? అని అడిగాను.

అందుకు వారు రజి ఇలా అన్నారు. దైవ ప్రవక్త (స) పలికినట్లుగానే నేను కూడ పలికాను. ఒక ముసల్మానుడి పక్షంలో నలుగురు వ్యక్తులు మంచిని పలికినచో అల్లాహ్ తాలా అతడికి స్వర్గంను ప్రసాదించును. అందుకు నేను ఒకవేళ ముగ్గురు వ్యక్తులైనచో అని అడిగాను. అందుకు వారు ముగ్గురు వ్యక్తులైనా పర్వాలేదు అని అన్నారు. అప్పుడు నేను ఒకవేళ ఇద్దరు వ్యక్తులైనచో అని అడిగాను. అందుకు వారు ఇద్దరైన పర్వాలేదు అని అన్నారు. ఆ తరువాత నేను ఒక వ్యక్తిని గూర్చి అడిగి తెలుసుకోలేక పోయాను.

**అందుకే ప్రతి ఒక్క వ్యక్తి తన సంపదలో నుండి ఒక భాగాన్ని తప్పకుండా జకాత్ రూపంలో చెల్లించాలని ఇస్లాం ఆదేశిస్తున్నది.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు అల్ మోమినూన్ అధ్యాయపు 5వ సూక్తి **వల్లజీన హుం లిజ్జకాతి ఫాఇలూన్** ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

మరల ఇలా తెలపడం జరిగింది. విశ్వాసులు ఆ స్థాయి నుండి కూడ ప్రగతిని సాధిస్తూ పేదల అభివృద్ధికి సహక రించుటకు ఎల్లప్పుడు తమ సంపదను ఖర్చుచేయు స్థాయికి చేరుకుంటారు. నిజానికి ఇస్లాం అభిమతం ఏమిటనగా ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి ఒక్క దానిని అల్లాహ్ తాలా మానవజాతి యొక్క మిశ్రమ ప్రయోజనాల కోసమే పుట్టించాడు. అంతేగాని ఎవరో ఒకరికి ప్రత్యేకించ బడ లేదు. ప్రపంచంలో సంపాదించునట్టి అన్ని రకాల సంపదలను నిజానికి ఇతరులకు సహాయం చేయడం కోసమే సమకూర్చు కోవడం జరుగుతుంది. ఒక కూలి వాడికి అతని కూలి డబ్బులు ఇచ్చిన తరువాత కూడ అట్టి ధనవంతుని ధనంలో అట్టి కూలి వాడికి హక్కు ఉంటుంది. అందుకే ఇస్లాం జకాత్ చెల్లించమని ఆదేశించడం జరిగింది. త ద్వారా మానవుని సంపద ఇతరుల హక్కుల నుండి పవిత్రమగును. ఉదా॥ ఒక ఖనిజ సంపదకు చెందిన యజయాని ఒకవేళ తన ఖనిజంలో పని చేస్తున్న వారందరికి డబ్బు చెల్లించినప్పటికి అది వారి కూలి అనబడుతుంది. వాస్తవానికి ఇస్లామీయ బోధనల దృష్ట్యా ఆయా కూలీలు కూడ ఆ ఖనిజంలో భాగస్వాములే అవుతారు. అందువలన వారికి కూలి డబ్బులు చెల్లించనప్పటి కూడ అట్టి కూలీలకు ఉన్నటు వంటి యాజమాన్యపు హక్కు వారికి చెల్లించనట్లు కాజాలదు. అట్టి కూలీలకు కొంత ఎక్కువ నగదును చెల్లించనచో అది ఆ హక్కు చెల్లింపుకు ఒక రూపంగా భావించబడును. ఈ విధానం వలన కూడ అక్కడ పని చేస్తున్న అట్టి కొంత మంది కూలీల హక్కుయే పూర్తి గావించ బడుతుంది కాని, అట్టి ఖనిజంలో హక్కు దారులైన మిగిలిన ప్రపంచీకులు మాత్రం అట్టి హక్కును కోల్పోవడం జరుగుతుంది. అందుకే ప్రతి ఒక్క వ్యక్తి తన సంపదలో నుండి ఒక భాగాన్ని తప్పకుండా జకాత్ రూపంలో చెల్లించాలని ఇస్లాం ఆదేశిస్తున్నది. తద్వారా ప్రభుత్వాలు మానవ జాతి మిశ్రమ ప్రయోజనాల కోసం ఆ ధనమును ఖర్చుచేయడం జరుగుతుంది. ఈ విషయాన్నే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపారు. అన్వేషించబడిన ప్రతి ఖనిజంలో ప్రభుత్వానికి 1/5 వంతు హక్కు ఉంటుంది. తద్వారా ప్రభుత్వం దానిని పేదల కోసం ఖర్చు చేస్తుంది. ఈ విధముగా కూడ ఇస్లాం భూసంపదలో కూడ మానవజాతి మొత్తానికి హక్కును కల్పించింది. అదే విధముగా ఒక రైతు తన భూమిలో నుండి పంటను పండించి, తన పంటను తానే అనుభవించి నప్పటికి, అతడు మానవజాతి మిశ్రమ ప్రయోజనల కోసం సృష్టించిన నేల నుండి ప్రయోజం పొందిన వాడగును. కావున అతడు తన ఆదాయంలో నుండి కూడ కొంత భాగాన్ని తప్పకుండా ప్రభుత్వానికి చెల్లించాలి. తద్వారా ఆ భాగాన్ని ప్రజల ప్రయోజనాల కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. **(తదుపరి సంచికలో)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అసహనంను వ్యక్త పర్చని వారి దుఆలను అల్లాహ్ తాలా ఆలకిస్తాడు.**

---

**రమజాన్ మాసంలో ప్రార్థనల వైపు అల్లాహ్ తాలా ఎందుకింత శ్రద్ధను కల్గించాదనగా, తరువాత రోజులలో వాటిని మీ జీవితంలో భాగంగా మల్చుకోవలెను. ఒకవేళ ఇలా మల్చుకోనిచో కేవలం రమజాన్ మాసంలో చేసిన ప్రార్థనలు ఎలాంటి ప్రయోజనాలను కల్గించవు.**

---

**అల్లాహ్‌ను ప్రేమించడంలో లాభాలు తప్ప ఎలాంటి నష్టాలు ఉండవు. ప్రయోజనాలే అధికముగా ఉంటాయి. అతడు ప్రతి మంచికి చెలిమలాంటివాడు. అన్ని చెడుల నుండి కాపాడుతాడు. ప్రతి కష్టం నుండి కాపాడుతాడు. నన్నే యాచించుము, నీవు దుఆలు చేయుము, నేను సమాధానం ఇస్తాను అని అతడు అంటున్నాడు. నిజమైన ప్రేమికులు అల్లాహ్ తాలా సామిప్యతను ఆశిస్తుంటారు. అందుకే మనం కూడ అల్లాహ్ తాలా నుండి అతని సామిప్యతను ఆశించుటకు ప్రయత్నించవలెను.**

---

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నేను దాసుని భావనలకు అనుగుణముగా వ్యవహరిస్తాను. దాసుడు ఎప్పుడైతే నన్ను గుర్తు చేసుకుంటాడో, అప్పుడు నేను అతనితో ఉంటాను. ఒకవేళ అతడు నన్ను తన మనస్సులో గుర్తు చేసుకున్నచో నేను కూడ అతనిని నా మనస్సులో గుర్తు చేసుకుంటాను. ఒకవేళ అతడు ఏదేని సమావేశంలో నా గురించి ప్రస్తావించినచో నేను కూడ అతని ప్రస్తావనను అంతకంటే గొప్ప సమావేశంలో చేస్తాను. ఒకవేళ అతడు నా వైపు ఒక జాన దూరం వచ్చినచో నేను అతని వైపు ఒక చేతి దూరం వరకు వెళ్ళుతాను. ఒకవేళ అతడు నా వైపు ఒక చేతి దూరం వచ్చినచో నేను అతని వైపు రెండు చేతుల దూరం వెళ్ళుతాను. ఒకవేళ అతడు నా వైపు నడుచు కుంటూ వచ్చినచో నేను అతని వైపు పరుగెత్తుకుంటూ వెళ్ళుతాను.**

---

**అల్లాహ్ తాలా మనలను శత్రువుల నుండి, వ్యతిరేకుల నుండి రక్షించుగాకా! దుష్టులందరి నుండి కాపాడు గాకా! అల్లాహ్ తాలా ఈ రమజాన్ మాసంను మన జీవితంలో శాశ్వత మార్పును ఏర్పర్చు సాధనంగా మలుచును గాకా!. ఈ పవిత్రమైన మార్పు మన జీవితపు శాశ్వత భాగమైపోవును గాకా!. అల్లాహ్ తాలా ఇట్టి భాగ్యమును కల్గించుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 07మార్చి 2025, ( 07 అమాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

**వ ఇజా సఅలక ఇబాది అన్ని ఫ ఇన్ని ఖరీబున్ ఉజీబు దఅవత ద్దాఇ ఇజా ద ఆని ఫల్ యస్తజీబూ లీ వల్ యూమినూ బి లఅల్లహుం యర్షుదూన్ (బఖరహ్: 187)**

అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. నా దాసులు నన్ను గూర్చి నిన్ను ప్రశ్నించినప4డు నిశ్చయముగా నేను సమీపంలోనే ఉన్నాను. వారు నన్ను పిలుస్తూ దుఆలు చేసినచో నేను వారి దుఆలను ఆమోదిస్తాను. కావున వారు కూడ నా మాటను వినవలెను. నన్ను విశ్వసించవలెను. అప్పుడే వారు మార్గదర్శకంను పొందెదరు.

రమజాన్ మాసం ప్రారంభం కాగానే నమాజ్‌ల వైపు ఎక్కువ శ్రద్ధ చూపించాలనే ఆలోచనలు మనస్సులో కల్గుతుంటాయి. ఎందుకనగ ఇది శుభములను కల్గినటు వంటి మాసం. ఈ మాసంలో దుఆలు అధికముగా స్వీకరించబడుతాయి. అందువలనే సాధారణముగా ప్రజలు మస్జిద్ వైపు ఎక్కువగా శ్రద్ధను చూపుతారు. ఫజర్ లేదా ఇషా నమాజ్‌లలో మస్జిద్‌లో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు. సాధారణ రోజులలో ఫజర్, మఘ్రిబ్, ఇషా నమాజ్‌లలో రమజాన్ మాసంలో ఉన్నంత హాజర్ శాతం ఉండదు. మనం మస్జిద్‌కు వెళ్ళాలి, అల్లాహ్ తాలా నుండి అతని అనుగ్రహాలను యాచించవలెను అనే ఆలోచనలు ప్రజలలో ఈ మాసంలో రావడం కూడ అల్లాహ్ అనుగ్రహంగానే చెప్పవచ్చును.

ఇందుకు గల పునాది (కారణం ) ఏమిటనగా,రమజాన్ మాసంలో నరకపు ద్వారాలను మూసివేయడం జరుగుతుంది, షైతాన్‌ను సంకెళ్ళతో బంధించడం జరుగుతుంది. మరియు స్వర్గపు ద్వారములు తెరవబడుతాయి అని అల్లాహ్ తెల్పడం జరిగింది . **(సహి బుఖారి, కితాబ్ బదఅల్ ఖల్ఖు బాబ్ సఫితు ఇబ్లీసు వ జునూదహు హదీస్ 3277)**

అందువలన ప్రజలు బహుశా రమజాన్ మాసంలోనే ప్రార్థనలు చేయాలని భావిస్తుంటారు. అంతేగాకుండా రమజాన్‌లో చేయబడునట్టి దుఆలు, నమాజ్‌లే తమ మన్నింపులకు సామాగ్రిని కల్పిస్తాయని కూడ భావిస్తుంటారు. అహ్మదీయేతర చానల్స్, ఇస్లామీయ దేశాల చానల్స్‌లలో ఈ హదీస్‌ను పదే పదే ప్రచారం చేస్తుంటారు. నిజానికి ఇది చాలా తప్పుడు ఆలోచన.

రమజాన్ మాసంలో ప్రార్థనల వైపు అల్లాహ్ తాలా ఎందుకింత శ్రద్ధను కల్గించాడనగా, తరువాత రోజులలో వాటిని మీ జీవితంలో భాగంగా మల్చుకోవలెను. ఒకవేళ ఇలా మల్చుకోనిచో కేవలం రమజాన్ మాసంలో చేసిన ప్రార్థనలు ఎలాంటి ప్రయోజనాలను కల్గించవు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీరు కేవలం ఒక మాసంలోనే ప్రార్థనలు చేశారు. మరి మిగిలిన 11 మాసాల పరిస్థితి ఏమిటి?. కావున కేవలం రమజాన్‌లోనే నమాజ్‌లు చదవాలి, మస్జిద్‌లను నింపాలి అనే ఇలాంటి తప్పుడు ఆలోచనలను మానవులు తమ మేధస్సులో నుండి తీసివేయవలెను. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే విశ్వాస స్ఫూర్తితో, పుణ్యభావన సంకల్పంతో రమజాన్ మాసపు రాత్రులలో మేల్కొని నమాజ్‌లను చదువుతాడో అట్టి వ్యక్తి పూర్వపు పాపాములన్నియు క్షమించబడుతాయి. **(బుఖారి, కితాబు స్సామ్, బాబ్ మన్ సామ రమజాన ఈమానన్... హదీస్ 1901)**

నిస్సందేహముగా ఇది హుజూర్ (స) గారి ప్రవచనము. మానవుడు ఈ సత్కార్యములను తమ జీవితపు శాశ్విత భాగాలుగా మల్చుకొనుటకు ప్రయత్నించవలెను. నమాజ్‌ల వైపు శ్రద్ధ చూపవలెను, తహాజ్జుద్ సల్పవలెను, నవాఫిల్ చదవవలెను అనే ఆలోచనలు రమజాన్ మాసంలో ఎక్కువగా ఏర్పడుతుంటాయి. క్రమం తప్పకుండా నమాజ్‌లు చేసేవారు, దుఆలు చేసేవారు ఇలాంటి ఆలోచనలతో ప్రయత్నాలు చేస్తుంటారు. కాని కొంత మంది మాత్రం కేవలం రమజాన్ మాసపు రాత్రులలో మేల్కొని ప్రార్థనలు చేసినచో చాలును అని ఆలోచిస్తుంటారు.

మానవుడు తప్పిదాల బొమ్మ. తప్పులు జరుగుతుంటాయి. మరోవైపు అల్లాహ్ తాలా కూడ చాలా కరుణామయుడు, కృపాశీలుడు. అతడు క్షమించువాడు. అందుకే మనకు ఇలాంటి అవకాశమును కల్పించాడు. ఒకవేళ మీతో ఈ సంవత్సరం మధ్యలో చోటు చేసుకున్న తప్పిదాల విషయంలో ఇప్పుడు మీరు నూతన వాగ్దానం చేసుకున్నచో, మరియు ఆ వాగ్దానంపై స్థిరముగా ఉండుటకు ప్రయత్నిస్తూ, తదుపరి రోజులలో అల్లాహ్ తాలా ప్రార్థనల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించినచో, అల్లాహ్ తాలా ఆదేశించిన సత్కార్యములన్నింటిని ఆచరించుటకు ప్రయత్నించినచో ప్రయోజనం చేకూరును.

ఒక ముసల్మానుడు ప్రత్యేకముగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీలో ధార్మికత మరియు మార్గదర్శకత్వం ఏర్పడుటకే అల్లాహ్ తాలా ఈ రమజాన్ మాసపు ప్రార్థనలను ప్రత్యేకించాడు. ఈ ధార్మికత కేవలం ఒక మాసం కొరకు ఏర్పడదు. ఇది శాశ్విత ప్రయత్నాల వలన ఏర్పడుతుంది. అందుకే అల్లాహ్ తాలా పదే పదే గుర్తు చేయడానికి, తన కరుణతత్వాన్ని బహిర్గతం చేయడానికి, రమజాన్ మాసాన్ని తీసుకవస్తుంటాడు అనే విషయాన్ని స్వయముగా అల్లాహ్ యే తెల్పుచున్నాడు. తద్వారా మానవుడు దారి తప్పిన బాధ్యతలను గూర్చి మరల గుర్తు చేయవచ్చును. దేవుని హక్కులను చెల్లించాలి అనే విషయాన్ని కూడ గుర్తు చేయవచ్చును. దేవుని దాసుల హక్కులను చెల్లించాలనే విషయాన్ని గుర్తు

చేయవచ్చును. ఆ తరువాత మానవుడు ఏ విధముగా అల్లాహ్ తాలా మరియు అతని దాసుల హక్కులను చెల్లించుచున్నాడు, అల్లాహ్ తాలా హక్కులను చెల్లిస్తున్నాడా ? అని చూడవచ్చును. ఎప్పుడైతే అల్లాహ్ తాలా సఅలక ఇబాది ఎప్పుడైతే నా దాసుడు ఈ విధముగా ప్రశ్నిస్తాడో అని అల్లాహ్ తాలా తెల్పినచో దాని అర్థం ఇక్కడ నా దాసుడు అనగా దేవుని పట్ల ప్రేమాభిమానాలు ఉన్నటు వంటి వారు. ఎవరైన ఒకరిని ప్రేమిస్తున్నప్పుడు వారు సంవత్సరంలో 11 నెలలు పట్టించుకోకుండా ఉండి, కేవలం 1 నెలలోనే తమ ప్రేమను వ్యక్తపర్చరు. అలాంటప్పుడు దేవున్ని ప్రేమించేవారి , దేవుని దాసుల కర్తవ్యం ఏమిటనగా అల్లాహ్ తాలా ఆదేశించిన సత్కార్యములను నిరంతరముగా ఆచరించుటకు ప్రయత్నించవలెను. ఒకవేళ 11 నెలలో నిర్లక్ష్యం వహించినచో కనీసం ఈ నెలలోనైన వాటిని ప్రత్యేక శ్రద్ధతో ఆచరించుటకు ప్రయత్నించవలెను. లేదా ఆచరించవలెను. తద్వారా ఈ లోటు పాట్లు మరల పునరావృత్తం కావు.

నిజమైన ప్రేమికులు తాము ప్రేమించే వారి ప్రతి ఒక్క మాటను తప్పకుండా ఆచరిస్తారు. ప్రజలు ప్రాపంచిక ప్రేమలో మునిగిపోతుంటారు. ప్రాపంచికముగా ప్రేమించేవారిలో చాలా చెడులు ఉంటాయి. వాటి వలన నష్టం కూడ కల్గుతుంది. లేదా కనీసం వారి వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. కాని అల్లాహ్‌ను ప్రేమించడంలో లాభాలు తప్ప ఎలాంటి నష్టాలు ఉండవు. ప్రయోజనాలే అధికముగా ఉంటాయి. అతడు ప్రతి మంచికి చెలిమలాంటివాడు. అన్ని చెడుల నుండి కాపాడుతాడు. ప్రతి కష్టం నుండి కాపాడుతాడు. నన్నే యాచించుము, నీవు దుఆలు చేయుము, నేను సమాధానం ఇస్తాను అని అతడు అంటున్నాడు. నిజమైన ప్రేమికులు అల్లాహ్ తాలా సామిప్యతను ఆశిస్తుంటారు. అందుకే మనం కూడ అల్లాహ్ తాలా నుండి అతని సామిప్యతను ఆశించుటకు ప్రయత్నించవలెను. తమ ప్రార్థనలలో, రమజాన్ మాసపు ప్రార్థనలలో కేవలం ప్రాపంచిక ప్రయోజనాలను గూర్చి యచించకుండా, తమ ప్రియమైన అల్లాహ్ సామిప్యతను పొందుటకై దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆలు చేయవలెను. ఓ అల్లాహ్! మాకు నీ సామిప్యతను అనుగ్రహించుము. మాకు ఆమోదం పొందునట్టి దుఆలు చేయు భాగ్యమును కల్పించుము. మాకు నీ ధర్శన భాగ్యాన్ని కల్పించుము. మా ఉపవాసాలను స్వీకరించుము. ఇలాంటి దుఆలు చేసినప్పుడే రమజాన్ తరువాత కూడ ఎలాంటి చెడులు మన నుండి చోటు చేసుకోవు. పైగా సత్కార్యములను ఆచరించు భాగ్యము కూడ మనకు లభిస్తుందిద. దేవుని హక్కులు ఏమిటి? దేవుని దాసుల హక్కులు ఏమిటి? అనే అంశాలను గూర్చి అల్లాహ్ తాలా పదే పదే ఖుర్ఆన్ లో గుర్తు చేస్తు వచ్చాడు. కావున నీవు వాటిని ఆచరించుటకు ప్రయత్నించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీంలో 700ల ఆదేశాలున్నాయి.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పేజి 26)**

మరల ఖుర్ఆన్ కరీం పారాయణం చేయుటను గూర్చి కూడ రమజాన్ మాసంలో ప్రత్యేక శ్రద్ధను కల్గించడం జరిగింది. మనం ఖుర్ఆన్‌ను పారాయణం చేసినప్పుడు అల్లాహ్ తాలా మన కోసం అవతరింప జేసిన మరియు అందులో ఉన్నటు వంటి ఆదేశాలను గూర్చి కూడ అన్వేషిస్తుంటాము. మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 700లకు పై ఆదేశాలున్నాయని తెలిపారు. కావున మనం ఆయా ఆదేశాలను అన్వేషించినచో, వాటికి అనుగుణముగా ఆచరించుటకు కూడ ప్రయత్నిస్తుంటాము. ఒక నిజమైన ప్రేమికుని లక్షణం ఇలాగే ఉండాలి. ఆపై తాను ప్రేమించిన వారి మాటలను తూచ తప్పకుండా పాటించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించాలి. ఎందుకనగా అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. మార్గదర్శకం పొందుటకై మీరు నన్ను విశ్వసించవలెనని నా దాసులకు తెలియజేయుము. నేను ముందుగా తెల్పినట్లుగా అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల స్వచ్ఛమైన విధేయతను కనబర్చడమే సంపూర్ణ విశ్వాసం అనబడుతుంది. విశ్వాసం సత్కార్యములు ఒకదానికి మరొకటిగా తోడుగా ఉంటాయని కూడ అల్లాహ్ తాలా తెల్పినాడు. అందుకే ఈ సూక్తిలో నా మాటను వినవలెను అని చెప్పడం జరిగింది. సత్కార్యములను ఆచరించుము, పుణ్యకార్యములను తలపెట్టుము అనే ఆదేశాలే అ మాటలు. సత్కార్యములను కొనసాగిస్తూ, ప్రార్థనలు చేస్తూ, దుఆలు చేసినచో అలాంటి వారికి మిత్రుడిని అవుతాను అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. ఈ విషయాన్నే మరొక చోట ఇలా తెలిపాడు. **అల్లాహు వలియ్యుల్లజీన ఆమనూ** (బఖరహ్:258) విశ్వసించిన వారికి అల్లాహ్ తాలా మిత్రుడు అవుతాడు. అల్లాహ్ తాలా యొక్క స్నేహం మరియు అతని పట్ల గల విశ్వాసం మిమ్ములను అల్లాహ్ సామిప్యతను పొందువారిగా చేయును. అతడు సామిప్యతను అనుగ్రహించును. అందులో కూడ పురోగతి చెందుతూ ఉండును. ఈ సామిప్యత ఒకచోట నిలుచునది కాదు. అతడు దుఆలను కూడ ఆలకిస్తాడు.

కావున రమజాన్ మాసంలో ఈ స్థాయిని పొందడానికి మనం ప్రయత్నించవలెను. ఒకవేళ మనం ఆ స్థాయి నుండి దూరంగా ఉన్నచో, రమజాన్ మాసంలో చెల్లించవలసిన విధముగా నమాజ్‌లను చెల్లించనిచో, అల్లాహ్ తాలా సామిప్యతను పొందుటకు ప్రయత్నించనిచో అల్లాహ్ తాలా ఏ విధముగా మన స్నేహితుడు అవుతాడు. అలాంటి పరిస్థితులలో అల్లాహ్ తాలా మిత్రుడు కాలేడు. అల్లాహ్ తాలా కూడ కొన్ని నిబంధనలను విధించాడు. దుఆలు ఆమోదించబడుటకు కూడ కొన్ని నిబంధనలు ఉన్నాయి.

అన్నింటి కన్న ముందుగా అల్లాహ్ తాలా తన దాసుడు కావలెనని తెల్పినాడు. అతనికే ప్రత్యేకమై పోవలెను. ప్రత్యేక శ్రద్ధతో అతనిని ఆరాధించవలెను. అతనిని సర్వశక్తులకు మూలంగా భావించవలెను. ప్రాపంచిక దేవుడిని ఏర్పాటు చేసుకోకూడదు. తమ లక్షసాధన కోసం తమ అజ్ఞానంతో చిన్న చిన్న వ్యక్తులను తమ దేవుడిగా చేసుకోకూడదు. ఇలాంటి పనులు అన్యారాధన వైపు మళ్ళించును. కొన్ని రోజుల క్రితం ప్రత్యేక రక్షణ విభాగానికి చెందిన కొందరు జర్మనీ వక్తులు వచ్చారు. మేము ఎలా మా ఫలాన అధికారిని సంతోష పెట్టగలము ? అని ప్రశ్నించారు. అందుకు నేను వారికి ఈ విధముగా సమాధానం ఇచ్చాను. మీరు చేయునట్టి ప్రతి అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లుగా ఉండవలెను. ఒకవేళ మీరు అల్లాహ్ ప్రీతిని పొందుటకు పని చేసినచో అల్లాహ్ తాలా స్వయముగా మీ అధికారుల ఆలోచనలను మీ వైపు మళ్ళించును. వారు మీ ప్రగతికి కావలసిన సామాగ్రిని కల్పించుటకు ప్రయత్నించెదరు. మీ పట్ల కరుణ, దయ గుణాలతో వ్యవహరించెదరు. కాని అన్నిటి కంటే ముఖ్యమైన విషయమేమనగా, అల్లాహ్ తాలా దయానుగ్రహాలను పొందుటకు, అతని ఆదేశాలను ఆచరించుటకు ప్రయత్నించ వలెను.

ఇప్పుడు నేను హజ్రత్ చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ రజి గారికి చెందిన ఒక ఉదాహరణను వినిపించెదను. వారు ఒకసారి ఏ విధముగా విక్టోరియా రాణి ముందు తమ ఆందోళనను వ్యక్తపరిచారు. వారు కూర్చొని ఉన్నారు. పదే పదే తమ గడియారం వైపు చూస్తు ఉన్నారు. ఏమైంది? అని అధికారులు వారిని అడిగినప్పుడు, వారు నేను ప్రార్థన చేసుకునే సమయమైనది. ఆ సమయం ఇంకా దగ్గరపడుతున్నది. ఇది అల్లాహ్ ఆదేశం కావున దీనిని నేను తప్పకుండా నెరవేర్చవలెను, అందుకే ఈ సమయం ఎక్కడ వృధా అయిపోతుందో అని నేను ఆందోళన చెందుతున్నాను అని సమాధానం ఇచ్చారు. (సేకరణ, ఖాలిద్ మాస పత్రిక, డిసంబర్ 1985, జనవరి 1986, రబ్వా, పేజి 89). ఈ ధైర్యం, ఈ విశ్వాసాన్ని ప్రతి అహ్మదీయుడిలో ఉండవలెను. మనం ఉదాహరణలను ఇవ్వడమే కాదు, ఈ ఆదర్శమును అనుసరించవలెను.

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు సత్కార్యములను ఆచరింప జేయడం కోసం అనేక విషయాలను తెల్పినారు. అసంఖ్యాకమైన హదీస్‌లు ఉన్నాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు నేటి కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియశిష్యురికపు హక్కును చెల్లించారు. ఆపై మనలను కూడ ఆమా సత్కార్యములను వైపు నడిపించారు. వారు (అ) నిర్ధేశించిన బైఅత్ నిబంధనలలో ఎక్కువగా దేవుని హక్కులను , దేవుని దాసుల హక్కులను చెల్లించాలని సూచించారు. వీటి వైపు మనం ప్రత్యేక శ్రద్దను చూపించాలి. ఇలా శ్రద్ధ చూపించినప్పుడే అల్లాహ్ తాలా మన మిత్రుడు అవుతాడు. మన స్నేహితుడు అవుతాడు. మన దుఆలను ఆలకిస్తాడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అసహనంను వ్యక్త పర్చని వారి దుఆలను అల్లాహ్ తాలా ఆలకిస్తాడు.

**(ముస్లిం కితాబు జ్జికర్ వ ద్దుఆ బాబ్ బయాన్ ఇన్నహు యస్తజాబు లిద్దాఇ.... హదీస్ 6936)**

నేను చాలా దుఆలు చేశాను కాని అల్లాహ్ తాలా వాటిని ఆలకించలేదు అని పలుకరు. ఇది అవిశ్వాసం. విశ్వాసం నుండి దూరం పడవేయునట్టి మాటలు. విశ్వాసులు ఇలాంటి మాటల నుండి దూరంగా ఉండాలి. మొత్తానికి ఇలాంటి విషయాల వైపు కూడ ప్రత్యేక శ్రద్ధను చూపించాలి.

మేము చాలా దుఆలు చేశాము అని కొంత మంది నాకు కూడ లేఖలు వ్రాస్తుంటారు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మొదటి విషయమేమనగా, అల్లాహ్ సామిప్యతను పొందడానికి దుఆలు చేయలేదు. వారు తమ ప్రాపంచిక ప్రయోజనాల కోసం దుఆలు చేశారు. అది కూడ ప్రాపంచిక సమస్యలు మొదలైనప్పుడు దుఆలు చేయడం ప్రారంభించారు. కేవలం ప్రాపంచిక సమస్యలను దూరం చేసుకోవడానికే అల్లాహ్ ముందు మొకరిల్లినచో అలాంటి వారి దుఆలను అల్లాహ్ తాలా ఎందుకు ఆలకిస్తాడు. సాధారణ రోజులలో కూడ అతని హక్కులను చెల్లించనప్పుడే, అతని ఆదేశాలు పాటించినప్పుడే మిత్ర ధర్మం పూర్తి చేయబడుతుంది.అతని మాటలను విన్నప్పుడే అతడు మీ దుఆలను ఆలకిస్తాడు. కావున ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మనం కేవలం మన ప్రాపంచిక ప్రయోజనాల కోసం, ప్రాపంచిక పనుల కోసం మాత్రమే అల్లాహ్ తాలా సన్నిదికి వెళ్ళకూడదు. నిజానికి అల్లాహ్ తాలా యొక్క సామిప్యతను పొందడానికి మాత్రమే అల్లాహ్ సన్నిధికి వెళ్ళుటకు ప్రయత్నించవలెను. మనం ఇలా ప్రయత్నించినప్పుడే ఇన్షా అల్లాహ్ తాలా అల్లాహ్ తాలా మన దుఆలను ఆలకిస్తాడు. అప్పుడు అతడు మన దుఆలను వింటాడు, అందుకు తగిన సమాధానం ఇస్తాడు. ఎందుకనగా తన దాసులకు సమాధానం ఇస్తాను అని అల్లాహ్ తాలాయే చెప్పాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా తెలిపారు. మిత్రుల సంబంధం ఎలా ఉంటుందనగా, కొన్ని మిత్రుడు తన మిత్రుని మాటలను వింటాడు. కొన్ని సార్లు తన మిత్రున్ని తన ఆలోచనలకు అనుగుణముగా ఒప్పిస్తాడు. ఈ విధముగానే అల్లాహ్ తాలా కూడ వ్యవహరిస్తాడు. కాని ఒక విశ్వాసి దుఆ బహిరంగముగా అల్లాహ్ తాలా తిరస్కరించినచో దాని వలన కూడ ఆ విశ్వాసికి ప్రయోజనమే చేకూరుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 3, పేజి 386, ఎడిషన్ 1984)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిన విషయాల సారంశం ఇది. ఎందుకనగా ఇప్పుడు మేము దుఆ చేశాము అని పలుకుతుంటారు. అయితే మొదటి విషయమేమనగా మీ ప్రాపంచిక అవసరం కొరకు మీరు దుఆ

చేశారు. అంతేగాని ధర్మం కొరకు, ధార్మిక ఉన్నతి కొరకు, ధార్మిక అభ్యుదం కోసం, దేవుని సామీప్యతను పొందడం కోసం దుఆలు చేయలేదు. ఒకవేళ అతడు విశ్వాసియే అయిన కూడ కొన్ని సార్లు అతని దుఆలు కూడ ఆమోదించబడవు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఇది స్నేహ ధర్మం. కొన్ని సార్లు అంగీకరిస్తాడు, మరికొన్ని సార్లు అంగీకరించడు. అంగీకరించని వాటిలో కూడ అల్లాహ్ తాలా తన మిత్రుని కోసం మంచికి చెందిన సామాగ్రినే ఏర్పాటు చేయును. కొన్ని విషయాలను అంగీకరించడు. అందుకు భిన్నముగా ఇతర మార్గాల ద్వారా వారికి ప్రతిఫలములను అందజేస్తాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. అనగా నా దాసులు నా గురించి దేవుడు ఉన్నాడు అనడానికి ఆధారం ఏదని? ప్రశ్నించినప్పుడు అందుకు సమాధానం నేను చాలా దగ్గరగా ఉన్నాను అవుతుంది. అనగా ఇందుకోసం పెద్ద పెద్ద ఆధారాల అవసరం ఉండదు. సమీపంలో ఉన్నటు వంటి నా ఉనికినే ఆధారంగా అర్థం చేసుకోవచ్చును. ఎంతో సులువుగా, నా ఉనికికి చెందిన ఆధారం చెప్పవచ్చును. మరల ఇలా తెలిపారు. ఆ ఆధారం ఏమిటనగా, దుఆ చేసేవారు ఎవరైన నన్ను పిలిచినప్పుడు నేను వారి దుఆలను ఆలకిస్తాను. నా దైవవాణుల ద్వారా నేను వారికి విజయపు శుభవార్తలను అందిస్తాను. వాటి ద్వారా కేవలం నా ఉనికి పట్ల నమ్మకం కలుగడమే కాకుండా, నేను సర్వజ్ఞుడను అనే విషయంపై కూడ నమ్మకం కుదురుతుంది. అప్పుడు అల్లాహ్ తాలా ఆలకిస్తాడు మరియు సమాధానం ఇస్తాడు అని తెలుసుకుంటాడు.

రియూయూ ఆఫ్ రిలిజియన్‌కు చెందిన మన సభ్యులు కొన్ని సంవత్సరాలుగా గాడ్ సబ్మిట్ అనే కార్యక్రమమును చేపట్టుతున్నారు. వివిధ సమయాలలో ఆ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంవత్సరం కూడ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలు తమ దుఆలు ఆమోదం పొందిన ఘట్టాలను ఆ కార్యక్రమాలలో వినిపిస్తున్నారు. ఘటనలను వినిపిస్తున్నారు. అల్లాహ్ తాలా వారి దుఆలను ఏ విధముగా ఆలకించాడు. వారి దుఆలు ఆలకించబడడం వలన ఏ విధముగా వారికి అల్లాహ్ తాలా ఉనికి పై నమ్మకం పెరిగిందో వినిపిస్తున్నారు. కాని షరతు ఏమిటనగా, ఇలా తెలిపారు.

నేను వారి దుఆలను ఆలకించుటకు అనుగుణమైన నిష్టాపరతను, దైవభీతి స్థితిని ఏర్పర్చుకోవలెను.

నేను మీ దుఆలను ఆలకించుటకు నిష్టాపరతతో కూడిన, దైవభీతి స్థితిని ఏర్పర్చుకోవాలని అల్లాహ్ తాలా తెల్పినాడు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. నిష్టాపరతతో కూడిన, దైవభీతికి చెందిన స్థితిని ఏర్పర్చుకోవాలని, అప్పుడే నేను ఆలకిస్తాను అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. అంతేగాని సాధారణముగా నేను ఆలకించను. కావున ఇప్పుడు అల్లాహ్ తాలా మన దుఆలను ఆలకించుటకు ఈ దైవభీతికి మరియు నిష్టాపరతకు చెందిన స్థితిని మనం ఏర్పర్చుకోవలెను. మరల వారు (అ) ఇలా తెలిపారు. నన్ను కూడ విశ్వసించాలి. హుజూర్ (అ) ఈ సూక్తిని గూర్చి వివరిస్తున్నారు. వారికి సంపూర్ణ దైవజ్ఞానం లభించడానికి ముందు అల్లాహ్ ఉన్నాడని, అతడు సర్వశక్తులను, యుక్తులను కల్గియున్నాడని అంగీకరించవలెను. ఎందుకనగా విశ్వసించిన వ్యక్తికే దైవజ్ఞానం ప్రసాదించడం జరుగుతుంది. ఇప్పుడు ఈ విషయాన్ని కూడ అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. ఈసూక్తిలో అనగా ఫల్ యస్తజీబూలీ వల్ యూమినూ బీ వారు నా మాటలను వినవలెను. నన్ను విశ్వసించవలెను. నా దాసులకే ఇది వర్తిస్తుంది. తన దాసులకు అనగా నిజమైన విశ్వాసులు, నిజమైన దాసులకు అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. నేను ముందుగా తెల్పినట్లుగా కొన్ని సందర్భాలలో బలహీన విశ్వాస స్థితి కూడ ఏర్పడుతుంది. అప్పుడు వారు అల్లాహ్ తాలా సన్నిధికి చేరుకోని తమ విశ్వాసాన్ని పటిష్టం చేసుకోవలెను. ఈ స్థితి ఏర్పడినప్పుడే సర్వశక్తివంతుడైన వాడు అల్లాహ్‌యే అని తెలుసుకోగలుగుతారు. మరియు వారి విశ్వాసం కూడ అభివృద్ధి చెందుతూ పోతుంది. నా దాసుడు ఇంత సమీపంనకు వస్తున్నాడని అల్లాహ్ చూసినప్పుడు అతడు దాసుని విశ్వాసంను కూడ పెంచును.

మరల ఇలా తెలిపారు. అతనికి దైవజ్ఞానం ఇవ్వబడుతుంది. అప్పుడే అతడు ఆ స్థితికి చేరుకుంటాడు. ఫలితముగా అల్లాహ్ తాలా అతని దుఆలను ఆలకించును. అతడు అల్లాహ్ తాలా యొక్క వాస్తవికతను కూడ గుర్తించును. ఒకవేళ ఏదేని దుఆను అల్లాహ్ తాలా ఆలకించనప్పుడు కూడ అతని మనస్సులో ఒక మనశ్శాంతిని ఏర్పాటు చేయును. ఫలితముగా అల్లాహ్ తాలా నా దుఆలను ఆలకించలేదనే ఆలోచనయే అట్టి మానవులకు రాదు. నా అవసరాన్ని అల్లాహ్ తాలా ఇతర మాధ్యమాల ద్వారా పూర్తి చేయును అని భావిస్తాడు. మరల వారు (అ) ఇలా తెలిపారు. దైవభీతి ఉండాలి, దైవ హక్కులను చెల్లించువాడై ఉండాలి. అల్లాహ్ తాలా దాసుల హక్కులను కూడ చెల్లించువాడై ఉండాలి. ఇదే దైవభీతి. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అప్పుడే నేను మీ దుఆలను ఆలకిస్తాను. ఫలితముగా విశ్వాసం మరియు నమ్మకంలో మానవుడు ప్రగతిని సాధిస్తూ పోతుంటాడు. కొంత దైవజ్ఞానం అందించబడుతుంది. ఆ తరువాత ఆ జ్ఞానం నెమ్మది నెమ్మదిగా పెరుగూ పోతుంది. వారు (అ) ఇలా తెలిపారు. అప్పుడు సంపూర్ణ దైవజ్ఞానం ఏర్పడుతూ ఉంటుంది.

**(అయ్యామే సులహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 14, పేజి 260-261)**

మరల ఖుర్‌ఆన్ కరీంలో ఈ సూక్తి గలదు. యూమినూన బిల్ ఘైబి అనగా భవిష్యకార్యములను కూడ విశ్వసించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఈ సూక్తికి ఎంతో మధురమైన విశ్లేషణ చేశారు. ఒకచోట ఇలా తెలిపారు. భవిష్య కార్యాచరణ (ఘైబ్ ) కూడ అల్లాహ్ నామమే.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పేజి 11 ఎడిషన్ 2022)**

మరల ఇలా తెలిపారు. ప్రతి దుఆ కంటే ముందు దేవుడు ఉన్నాడు, అనేక విశిష్టతలను కల్గియున్నాడు, సర్వశక్తులను, మహత్యములను కల్గియున్నాడు అనే నమ్మకంను కల్గియుండాలి. ఈ నమ్మకంతోని అల్లాహ్ తాలా వైపు వెళ్ళినప్పుడు, అతని ముందు మోకరిల్లినప్పుడు, అతనిని యాచించినప్పుడు అల్లాహ్ తాలా పట్ల సంపూర్ణ గుర్తింపు ఏర్పడుతుంది. దైవజ్ఞానం ఏర్పడుతుంది. దుఆల ఆమోదిత నిదర్శనాలను కూడ చూడడం జరుగుతుంది. చాలా మంది అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చూస్తుంటారు. కొన్ని సంఘటనలను కూడ ప్రస్తావించుతూ ఉంటాడు. నేను ముందుగా తెల్పినట్లుగా గాడ్ సబ్మిట్‌లో ఎంతో మంది ప్రజలు తెలియ జేస్తుంటారు. వాటి వలన వారి విశ్వాసం కూడ పటిష్టమవుతుంది. అంతేగాని మేము అల్లాహ్ తాలా పై సంపూర్ణ నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్గియున్నామని నోటితో మాట్లాడుతూ, అతని ఆదేశాలను పాటించకుండా ఉండడం అనేది జరుగదు. కేవలం సంవత్సరం మొత్తంలో రమజాన్ మాసంలోనే నమాజ్‌లను చదువుటకు ప్రయత్నించరు. అనగా నేడు మస్జిద్‌లను నింపినట్లుగా కాదు. ఈ మస్జిద్‌లు ఎల్లప్పటికి నిండి ఉండాలి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదీయులు నమాజ్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతారు. కాని ఇప్పటికి బలహీనత, అలసత్వం వహిస్తున్న ప్రాంతాల వారు తమ బలహీనతలను దూరం చేసుకోవాలి. అంతేగాకా మనం ఈ రమజాన్ మాసంలో మన ప్రార్థనల ప్రామాణికత అత్యున్నత స్థాయికి చేరునట్లుగా ఉండేలా చూసుకోవాలి. మనకు దేవుని సామీప్యతను అనుగ్రహించునది కావలెను. తద్వారా మనం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక దాసులుగా పిలువబడుతాము. అతని పిలుపును ఆచరించువారము కావలెను. అందుకు ఫలితముగా అల్లాహ్ తాలా మన దుఆలను ఆలకిస్తాడు. కావున ఈ రమజాన్ మాసంలో మనం ఒక వాగ్దానం చేయవలెను. అదేమనగా మనం మన ప్రార్థనలను బ్రతికించుకోవాలి. ఇందుకోసం కూడ మనం అల్లాహ్ తాలాతోనే దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా మనకు ఈ వాగ్దానంను నెరవేర్చు భాగ్యంను కల్గించుగాకా!. ఆ తరువాత పూర్తి స్థాయిలో ఆ వాగ్దానమును నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. ఈ ప్రయత్నం జరిగినప్పుడు, దానిని పూర్తి చేయుటకు పూర్తి స్థాయిలో తమ శక్తులను వినియోగించినప్పుడు, పూర్తి స్థాయిలో అటు వైపు శ్రద్ధ చూపినప్పుడే అల్లాహ్ తాలా ఇంతటి సామిప్యతపు అనుబంధం ఏర్పడుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా మిత్రుడు అవుతాడు. అతడు ముందుగా తెల్పినట్లుగా నా మాటలను ఆచరించువారికి నేను మిత్రుడిని అవుతాను.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి యల్లాహు తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీలో ఎవరికైతే దుఆల ఆమోదిత ద్వారము తెరువబడినచో, నిజానికి అతని కోసం కరుణా ద్వారం తెరిచినట్లు అవుతుంది. అల్లాహ్ తాలా దుఆ చేయువారు ఆ సమయంలో అన్నిటి కంటే ఎక్కువగా ఇష్టమైన అతని రక్షణను కోరుకోవడం చాలా శ్రేయస్కరం.

**(తిర్మిజి, కితాబుద్దావతు, బాబ్ మన్ ఫతహ్ లహు మిన్‌కుం బాబ్ దుఆఅ హదీస్ 3548)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. దుఆ అనేది, వచ్చిన కష్టం కంటే రాబోవు కష్టం నుండి ఎక్కువ ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. కావున ఓ అల్లాహ్ దాసులారా! కావున మీరు దుఆలు చేయడాన్ని విధిగా భావించుకోండి. ఇప్పుడు రమజాన్ మాసంలో ఇబ్బందులు రావు, కష్టాలు రావు. వేరు వేరు సమయాలలో అవి వస్తుంటాయి. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీరు కేవలం ఆయా సమయాలలోనే దుఆలు చేయడం కాదు, అనగా మీకు సమస్యలు, కష్టాలు ఎదురైనప్పుడే దుఆలు చేయడం కాదు, కష్టాలు రాకముందు, మరేదైన సమయంలో వచ్చేటు వంటి కష్టాలు, వాటి నుండి మిమ్ములను కాపాడుటకు ఈ దుఆలు పని చేస్తాయి. కావున మీరు ఎల్లప్పుడు దుఆలు చేస్తూ ఉండండి, అల్లాహ్ తాలా అభయంలోకి చేరుటకు ప్రయత్నించండి అని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. ఫలితముగా అల్లాహ్ తాలా వచ్చిన కష్టాలను కూడ దూరం చేయును, పైగా అల్లాహ్ తాలా తన బహుమతులను కూడ అనుగ్రహించును. అల్లాహ్ తాలాయే సర్వజ్ఞుడు కావున భవిష్యత్తులో కూడ ఏదేని సమస్య లేదా కష్టం వచ్చినచో అల్లాహ్ తాలా ఆయా సమస్యలను, కష్టాలను దూరం చేస్తాడు. ఎల్లప్పుడు ప్రయోజనాలను చేకూర్చుతాడు. ఇలాంటి స్థితి ఏర్పడినప్పుడే మానవుడు నిజమైన విశ్వాసి అనబడుతాడు. పైగా అల్లాహ్ తాలా ఇట్టి మానవులను విశ్వాసుల పరిధిలోకి చేర్చుతాడు. కావున దుఆలలో సన్మార్గములను గూర్చి అల్లాహ్ ను యాచించినచో వచ్చిన కష్టాల నుండి రక్షించబడుతారు. మరియు రాబోవు కష్టాల నుండి కాపాడబడుతారు. కావున ఈ కరుణమయమైన ద్వారాలను తెరిపించుకోవడం కోసం మనం నిరంతరం మన జీవితంలో ఒక మార్పును ఏర్పర్చుకోవాలి. ఆ మార్పు అల్లాహ్ తాలాతో మనం అనుబంధాన్ని ఏర్పర్చుకోవడం. మనం సంతోషంలో, బాధలో, విలాసంలో, కష్టాలలో ఎల్లప్పుడు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాన్ని యాచిస్తూనే ఉండాలి. హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మన సంరక్షుడైన అల్లాహ్ ప్రతి రాత్రి మనకు అతి సమీపమైన ఆకాశం వరకు వస్తాడు, రాత్రి వేళ మూడవ భాగం మిగిలి ఉండగా అల్లాహ్ తాలా ఇలా అంటాడు. నన్ను పిలిచే వారు ఎవరు ఉన్నారు. నేను వారికి సమాధానం ఇస్తాను. ఎవరు నన్ను అడుగుటకు

సిద్ధముగా ఉన్నారు. నేను వారికి అనుగ్రహిస్తాను. ఎవరు నా నుండి క్షమాపణలు కోరుకుంటారు, నేను వారిని క్షమించివేస్తాను.

**(బుఖారి కితాబు ద్దావతు బాబ్ దుఆ నిస్ఫ్ లైల్ హదీస్ 6321)**

ఇప్పుడు ఈ అంశం రమజాన్‌తో ప్రత్యేకించబడలేదు. ఇక్కడ సాధారణ రోజులను గూర్చి కూడ తెల్పడం జరుగుతుంది. ఎప్పుడైన ఏ దాసుడైన రాత్రివేళ నన్ను యాచించినచో నేను అతనికి అనుగ్రహిస్తాను. నేను అతనికి అనుగ్రహిస్తాను. అతని పిలుపుకు సమాధానం ఇస్తాను. కావున అల్లాహ్ తాలా రమజాన్ మాసంలో ఒక ప్రత్యేక సందర్భమును ఏర్పాటు చేశాడు. అనగా ప్రార్ధనల వైపు శ్రద్ధ చూపుము. ఎందుకనగా అందరి దృష్టి ప్రార్ధనల వైపు వెళ్ళుతుంది కావున ఆయా రోజులలో మీరు కూడ శ్రద్ధ చూపినచో మీకు కూడ ఆయా సత్కార్యముల అలవాటు పడుతుంది. ఒక నెలలో అలవాటు పడినచో దానిని జీవితపు శాశ్విత భాగంను మల్చుకొనుటకు ప్రయత్నించవలెను.

ఒక కథనములో ఇలా గలదు. ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. కష్టాల సమయంలో కూడ అల్లాహ్ తాలా అతని దుఆలను స్వీకరించాలని ఎవరైతే కోరుకుంటారో అలాంటి వారు విలాసమైన, సౌకర్యవంతమైన రోజులలో కూడ అధికముగా దుఆలు చేయవలెను.

**(తిర్మిజి, కితాబు ద్దావత్ బాబ్ మా జాఅ ఇన్ దవతుల్ ముస్లిము ముస్తజాబతు హదీస్ 3382)**

ఇంతకు ముందు కూడ ఒక హదీస్‌ను ఆధారం చేసుకోని ప్రస్తావించడం జరిగింది. కావున ఈ విషయాలు చాలా ముఖ్యమైనవి. వీటిని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలా మనం అనుబంధం ఎల్లప్పుడు ఉండాలి. మనం కష్టాలలో ఉన్నా, సుఖాలలో ఉన్నా, బాధలో ఉన్నా, సమస్యలో ఉన్నా అల్లాహ్ తాలా వైపే పరుగెత్తవలెను. అతని ముందే అభ్యర్ధించవలెను. అంతకు మించి మనం అల్లాహ్ తాలాకు నిజమైన మిత్రుడిగా మారుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలాను మన స్నేహితుడిగా మల్చుకొనుటకు మనం నిరంతరం అతని సన్నిధిలో మొకరిల్లవలెను. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా, సాధారణ రోజులలో కూడ నిరంతరం ఇటువైపు శ్రద్ధను చూపాలి. ఈ హదీస్ కూడ ఈ విషయాన్నే తెల్పుచున్నది. కేవలం కష్టాల సమయంలో లేదా, అవసరం ఉన్నప్పుడు మాత్రమే అల్లాహ్‌ను గుర్తుచేసుకోవడం కాదు, ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటూనే ఉండాలి. మరొక కథనములో కూడ ఇలా గలదు. ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నేను దాసుని భావనలకు అనుగుణముగా వ్యవహరిస్తాను. దాసుడు ఎప్పుడైతే నన్ను గుర్తు చేసుకుంటాడో, అప్పుడు నేను అతనితో ఉంటాను. ఒకవేళ అతడు నన్ను తన మనస్సులో గుర్తు చేసుకున్నచో నేను కూడ అతనిని నా మనస్సులో గుర్తు చేసుకుంటాను. ఒకవేళ అతడు ఏదేని సమావేశంలో నా గురించి ప్రస్తావించినచో నేను కూడ అతని ప్రస్తావనను అంతకంటే గొప్ప సమావేశంలో చేస్తాను. ఒకవేళ అతడు నా వైపు ఒక జాన దూరం వచ్చినచో నేను అతని వైపు ఒక చేతి దూరం వరకు వెళ్ళుతాను. ఒకవేళ అతడు నా వైపు ఒక చేతి దూరం వచ్చినచో నేను అతని వైపు రెండు చేతుల దూరం వెళ్ళుతాను. ఒకవేళ అతడు నా వైపు నడుచు కుంటూ వచ్చినచో నేను అతని వైపు పరుగెత్తుకుంటూ వెళ్ళుతాను.

**(బుఖారి, కితాబు త్తౌహీద్ బాబ్ మా యజ్‌కిరూ ఫీ జాతి వన్నౌఅతి హీస్ 7405)**

కావున ప్రతి అహ్మదీయుడు అల్లాహ్ తాలా నామమును స్మరించుకుంటూ ఉండుటకు ప్రయత్నించవలెను. మన ప్రతి వాక్కు, ప్రతి ఆచరణ అల్లాహ్ వైపు తీసుకవెళ్ళుటకు అనుగుణముగా ఉండవలెను. మన ప్రతి అడుగు అల్లాహ్ తాలా వైపు నడిపించునట్లుగా ఉండవలెను. అప్పుడే అల్లాహ్ తాలా పరుగెత్తుకుంటూ మనవైపు వస్తాడు. మనలను తన ప్రేమపూర్వకమైన దుప్పటితో కప్పి పుచ్చుతాడు. తమ అవసరాలను కూడ తీర్చుతాడు. ఇబ్బంది, సుఖం, కష్ట, లాభ సమయంలో ఎల్లప్పుడు మనం అతని దాసులమై ఉండవలెను. మరొక కథనములో ఇలా గలదు. ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. జున్నూన్ అనగా హ॥జ్రత్ యూనుస్ ప్రవక్త చేప కడుపులో ఉన్నప్పుడు లా ఇలాహ ఇల్లా అంత సుబ్‌హానక ఇన్ని కుంతు మినజ్జాలిమీన్ (అన్బియా:88) అనే దుఆ పఠించడం జరిగింది. మరల ఇలా తెలిపారు. ఏ ముసల్మానుడైతే ఈ దుఆను ఏదేని కష్ట సమయంలో పఠించినచో అల్లాహ్ తాలా ఈ దుఆను తప్పకుండా ఆమోదిస్తాడు.

**(తర్మిజి కితాబు ద్దవాతు బాబ్ ఫి దావతు జున్నూన్ హదీస్ 3505)**

మానవుల నుండి తప్పిదాలు చోటు చేసుకుంటాయని మనకు దుఆల వైపు శ్రద్ధను కల్పిస్తూ ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనపై ఎంతో కరుణా స్వభావాన్ని ప్రదర్శించారు. మానవుడు కొన్ని సార్లు అల్లాహ్ తాలా హక్కులనే చెల్లించడు. అయినా కూడ అల్లాహ్ తాలా తన దాసులను కరుణిస్తూనే ఉంటాడు. అల్లాహ్ తాలా స్వయముగా వారికి ఈ దుఆలను నేర్పించడం జరిగింది. ఖుర్‌ఆన్ కరీంలో నేర్పించబడినటు వంటి అనేక దుఆలను అల్లాహ్ తాలా ఎవరి కోసం పొందుపర్చాడు?. ప్రవక్తల దుఆలతో పాటు ఎందుకని వారిని గూర్చి ప్రస్తావించడం జరిగింది?. అల్లాహ్ తాలా ఈ దుఆలను మనం అల్లాహ్ తాలా నుండి యాచించడం కోసమే మనకు నేర్పించాడు. అల్లాహ్ తాలా నేర్పించిన ఈ దుఆలను అల్లాహ్ తాలా స్వీకరిస్తాడు. కాని ఇక్కడ మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మనం ముందుగా అతని హక్కులను చెల్లించవలెను. ఫల్‌యస్తజీబూ లీ అనే ఆదేశాన్ని అల్లాహ్ తాలా ఇచ్చాడు. అనగా నా పిలుపుకు స్పందిస్తూ సమాధానం ఇవ్వుము. నా మాట వినుము. మీ విశ్వాసాన్ని తాజాగా మార్చుకోండి. కావున మనం ఏ స్థాయి మేరకు అల్లాహ్ తాలా ఆదేశాలను పాటిస్తున్నాము అని మన స్థితులను గూర్చి పూర్తిగా పర్యవేక్షించుకోవాలి.

నేను ఇప్పుడు చదివి వినిపించిన హ॥జ్రత్ యూనుస్ అలైహిస్సలాం గారి దుఆను గూర్చి వివరిస్తూ హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. ఈ దుఆ వలన అల్లాహ్ తాలా దైవనిర్ణయాన్ని కూడ మార్చగలడనే ఒక గుణపాఠం నెర్చుకోవచ్చును. రోదించడం, ఎక్కిలు పడి ఏడ్వడం, దాన ధర్మాలు చేయడం వంటివి హ॥జ్రత్ యూనుస్ అలైహిస్సలాం గారి జాతి చేసింది. ఇలా చేయడం వలన మానవులు చేసిన నేరాలు కూడ క్షమించబడుతాయనే ప్రస్తావన గలదు. ఆరోపణలు చేయడం జరిగింది. శిక్షించడానికి నిర్ణయించుకోవడం జరిగింది. అప్పుడు కూడ కూడ దుఆ ఆ శిక్షను రద్దు చేయించింది.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 238, ఎడిషన్ 1984)**

నేను ముందుగా తెల్పినట్లుగా కొందరు ఇప్పుడు ఇలా మాట్లాడుతుంటారు. అల్లాహ్ తాలా ముందే ఇలా దైవనిర్ణయాన్ని లిఖించినచో, ఇలా జరుగవలసి ఉంటుందని అల్లాహ్ తాలాకు ముందే తెలిసినచో మరి మనకు ఇలా దుఆ చేయవలసిన అవసరం ఏమున్నది?. మనకు సత్కార్యములు చేయవలసిన అవసరం ఏమున్నది?. హుజూర్ (అ) ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఈ దుఆను నేర్పించాడు. హ॥జ్రత్ యూనుస్ (అ) ఘటనను ప్రస్తావించి, నేను నిర్ణయించిన తీర్మాణాలను, నేను తీసుకున్న నిర్ణయాలను నేను మార్చుతుంటాను. ఎప్పుడనగా, మీరు ఒకవేళ ఏడ్చినప్పుడు, రోదించినప్పుడు, మీరు అల్లాహ్ తాలాతో సరైన అనుంబంధాన్ని పెంచుకున్నప్పుడు, మీరు సత్కార్యములు చేస్తున్నప్పుడు, చెడులను వీడినప్పుడు. అల్లాహ్ తాలా ఆస్థానంలో మోకరిల్లుతూ తల్లడిల్లినప్పుడు. మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. నేను మీకు ఈ విషయాన్ని అర్థమయ్యేలా చెప్పాలనుకుంటున్నాను. ఎవరైతే కష్టాలు రాకముందే దుఆలు చేస్తారో , అస్తగ్ఫార్‌లు చదువుతుంటారో, దాన ధర్మాలు చేస్తుంటారో అల్లాహ్ తాలా వారిని కరుణిస్తూ ఉంటాడు. దైవ శిక్ష నుండి వారిని కాపాడుతు ఉంటాడు.

ఈ విషయాన్నే హుజూర్ (అ) తెలియజేస్తున్నారు. కష్టాలు వచ్చినప్పుడు కూడ అల్లాహ్ తాలా కరుణిస్తాడు. అప్పుడు కూడ అతడు కాపాడుతాడు. అది కూడ ఒకవేళ మీరు మనస్ఫూర్తిగా దుఆలు చేసినచో, నిజముగా అస్తగ్ఫార్‌లు చదివినచో (కాపాడుతాడు). మరల ఇలా తెలిపారు. “ నా ఈ మాటలను కథల వలే ఆలకించకుము. నేను అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. మీ స్థితులను పరిశీలించు కోండి. మీరు కూడ మీ మిత్రులకు దుఆలు చేయండి అని తెల్పండి.

ప్రాయశ్చిత్తములు దైవశిక్షల నుండి తీవ్రమైన కష్టాల నుండి కాపాడునవిగా నిలుస్తాయి. ” ఎక్కువగా ప్రాయశ్చిత్తములు చేసుకొనుము. ఇది ఒక ఢాలు వంటిది. అనగా మీ కోసం ఈ ప్రాయశ్చిత్తం ఒక ఢాలు వంటిది. ప్రాయశ్చిత్తం చేసుకున్నచో అల్లాహ్ తాలా మిమ్ములను కాపాడును. గత కొన్ని రోజుల క్రితం నేను దుఆలు చేయమని సూచించాను. వాటిలో అస్తగ్ఫార్‌ను పఠించుట వైపు శ్రద్ధను కల్పించడం జరిగింది. అస్తగ్ఫార్‌లు ఒక ఢాలు. మరల వారు (అ) ఇలా తెలిపారు. “ పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. మా కానల్లాహు ముఅజ్జిబహుం వ హుం యస్తగ్ఫిరూన్ (అన్ఫాల్ :34)” అల్లాహ్ తాలా స్వయముగా ఇలా తెలిపాడు. ఒకవేళ మీరు అస్తగ్ఫార్ చేస్తున్నచో అల్లాహ్ తాలా మిమ్ములను ఎందుకు శిక్షించును. అస్తగ్ఫార్‌లు చేయువారిని అల్లాహ్ తాలా ఎన్నడు శిక్షించడు. నిజమైన అస్తగ్ఫార్‌లై ఉండాలి. “ అందుకే ” మరల ఇలా తెలిపారు. “ఒకవేళ మీరు దైవ శిక్ష నుండి కాపాడబడాలనుకుంటున్నచో మీరు ఎక్కువగా అస్తగ్ఫార్‌లు చదవవలెను. ”

**(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 207, ఎడిషన్ 1984)**

కావున అల్లాహ్ తాలా ఈ దుఆలో ఈ విషయాన్నే ప్రస్తావించాడు. అనగా క్షమాపణలు కోరుకుంటున్న వారిని అల్లాహ్ తాలా శిక్షించాలని చూడడు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు. ఒకవేళ దైవ శిక్ష నుండి కాపాడబడాలని కోరుకుంటున్నచో మీరు ఎక్కువగా ప్రాయశ్చిత్తంలు చేసుకోవలెను. మరొక కథనములో ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.

అల్లాహ్ తాలా చాలా మొహమాటం కలవాడు. చాలా కరుణించువాడు, దానం చేయువాడు. ఎప్పుడైతే దాసుడు అతని ముందు తన రెండు చేతులను పైకి ఎత్తి యాచిస్తాడో, వారిని ఖాళి చేతులతో పంపడానికి సిగ్గుపడుతుంటాడు.

**(తిర్మిజి కితాబు ద్దవాతు, బాబ్ ఇన్నల్లాహా హయ్యు కరీం, హదీస్ 3556)**

అనగా స్వచ్ఛమైన మనస్సుతో చేయునట్టి దుఆలను తిరస్కరించడు. వాటిని ఆమోదిస్తాడు. కావున మనం అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన మనస్సుతో దుఆలు చేయవలెను. గత పాపాములు, పొరపాట్లను క్షమించమని కోరాలి. భవిష్యత్తులో సత్కార్యములను కొనసాగించుటకు అల్లాహ్ తాలా నుండి భాగ్యంను కోరవలెను. ఆపై వాటిపై స్థిరముగా ఉండుటకు ప్రయత్నించవలెను. రమజాన్ మాసంలో కూడ ఇందుకోసం దుఆలు చేయాలి. ప్రయత్నించవలెను. రమజాన్ మాసం తరువాత కూడ ఇందుకై ప్రయత్నించవలెను. అప్పుడు చూడండి! అల్లాహ్ తాలా ఏ విధముగా మనవైపు పరుగెత్తుకుంటూ వస్తాడో! ఏ విధముగా మనలను తన ఒడిలోకి తీసుకుంటాడో.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. “ ఏ విధముగానైతే దైవ గ్రంథములో మంచి వ్యక్తులు, చెడు వ్యక్తులు అని వేరు వేరుగా ప్రస్తావించడం జరిగిందో, వారికి వేరు వేరు స్థానాలను కేటాయించడం జరిగిందో, అదే విధముగా అల్లాహ్ తాలా సృష్టి ధర్మంలో కూడ ఆ ఇరువురు వ్యక్తుల మధ్య వ్యత్యాసంను కల్పించాడు. వారిలో ఒకరు అల్లాహ్ తాలాను అనుగ్రహాల చెలిమగా

భావించి తన వాక్కులు, ఆచరణలు, దుఆల వలన అతని నుండి శక్తి, సహాయంను పొందువాడు. మరొకరు కేవలం తన వ్యూహాలను, శక్తిని నమ్ముకోని దుఆలను అపహాస్యం చేయువాడు. ఇలాంటి వాడు అల్లాహ్‌ను పట్టించుకోక పోడమే కాకుండా ఎంతో గర్వముగా జీవితాన్ని జీవిస్తుంటాడు. ఏ వ్యక్తి అయితే కష్టాలు, సమస్యలు ఎదురైనప్పుడు అల్లాహ్ తాలాతో దుఆలు చేస్తాడో, ఆ కష్టాలను దూరం చేయమని కోరుకుంటాడో, దుఆలను పూర్తి స్థాయికి చేర్చుతాడో" ఇదొక షరతు. అనగా దుఆలను వాటి చరమ స్థాయికి చేర్చాలని షరతు. " అతడు అల్లాహ్ తాలా నుండి సంతృప్తిని మరియు నిజమైన ఆనందమును పొందుతాడు. " చరమస్థాయికి చేరుకున్నప్పుడు " ఒకవేళ అనుకోకుండా అతనికి అతను కోరుకున్నది దక్కక పోయినా కూడ మరోవిధమైన సంతృప్తి మరియు మనశ్శాంతి అల్లాహ్ తాలా నుండి వారికి లభిస్తుంది. " మరల ఇలా తెలిపారు. " వారు ఎన్నడు తాము కోరుకున్న దాని నుండి దూరం చేయబడరు. పైగా విజయవంతమైన విశ్వాస శక్తిలో అభివృద్ధి చెందును. నమ్మకంలో పెరుగును. "

**(అయ్యామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పేజి 236-237)**

మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందాలనే విషయాల వైపు ఇప్పుడు మనం చూసుకోవాలి. అల్లాహ్ తాలా స్వయముగా మంచి, చెడులలో వ్యత్యాసం చేశాడు. పుణ్యాత్ములు అల్లాహ్ తాలాను అనుగ్రహపు చెలిమగా భావిస్తుంటారు. ప్రతి అనుగ్రహానికి అల్లాహ్‌నే మూలంగా భావిస్తుంటారు. ప్రతి అనుగ్రహాన్ని అల్లాహ్ తాలా నుండి పొందాలను ఆశిస్తుంటారు. ఇందుకోసం అతని నుండి శక్తిని యాచించినచో అలాంటి ఖచ్చితముగా విశ్వాసులే. ఒక గర్విష్ఠుడి స్థితి ఇలా ఉండదు. ప్రాపంచిక సామాగ్రిని ఉపయోగించి నేను చాల సాధించుకుంటాను అని భావించుకుంటాడు. ఇలాంటి పరిస్థితి ఏర్పడినచో అల్లాహ్ తాలా కూడ వారిని అవకాశం చూసి పట్టుకుంటాడు. ఒక కథనములో ఇలా గలదు. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చిన ఉల్లేఖనం ఇది. ఏదేని సమావేశం నుండి హుజూర్ (స) వెళ్ళిపోతున్నప్పుడు వారు ఈ దుఆను చదివేవారు.

ఓ నా అల్లాహ్! నీవు మాకు నీ భయాన్ని అనుగ్రహించుము. ఆ భయాన్ని నీవు మా మరియు పాపాముల మధ్య అడ్డుగా నిలుపుము. నీ పట్ల మేము అవిధేయతను చూపకుండా చూడుము. మమ్ములు స్వర్గమునకు చేర్చునట్టి ఉన్నతమైన విధేయత గుణంను మాకు ప్రసాదించుము. ప్రాపంచిక కష్టాలు మాపై తెలికగా ఉండే అంతటి నమ్మకాన్ని మాకు ప్రసాదించుము. ఓ అల్లాహ్! నా అల్లాహ్! మా చెవుల నుండి, మా కన్నుల నుండి, మా శక్తి నుండి జీవితాంతం సరైన ప్రయోజనాలను పొందు భాగ్యమును కల్పించుము. మంచికి మమ్ములను వారసులను చేయుము. మాపై దౌర్జన్యం చేయువారి నుండి నీవే ప్రతీకారం తీర్చుకొనుము. మా పట్ల శత్రుత్వంను కల్గియున్న వారికి భిన్నముగా మాకు సహాయంను అందించుము. ధర్మంలో ఎలాంటి సంక్షభాలు రాకుండా నీవే కాపాడుము. ప్రపంచ సాధనయే మా చింతన, మా ఆకాంక్ష కాకుండా చూడుము. ప్రపంచ విద్యయే మా ఆకాంక్షగా కాకుండా చూడుము. అనగా మా విజ్ఞానం కేవలం ప్రాపంచికత వరకే పరిమితమై ఉండకూడదు. మా చింతన, మా ఆలోచనలు ప్రపంచ సాధనకై ఉండకూడదు. మరల ఇలా తెలిపారు. మా పట్ల కరుణ చూపని వారిని, మాతో చక్కగా వ్యవహరించని వారిని మాపై నియమించకుము.

**(తిర్మిజి, కితాబు ద్దవాతు బాబ్ అల్లాహుమ్మ అఖసము లనా.. హదీస్ 3502)**

కావున ఈ దుఆను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. హుజూర్ (స) ఎంతో ఆవేదనతో ఈ దుఆను అల్లాహ్ తాలాతో చేయడం జరిగింది. ఎంతో సంక్షిప్తమైన దుఆను ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం మనకు అందించారు. కావున మనం అల్లాహ్ తాలా ఈ విధముగా దుఆ చేయవలెను. మన శక్తులన్నియు, మన అవయవాలు, మన కన్నులు, చెవులు, ముక్కు, నాలుక, మెదడు, మనస్సు అన్నింటికి అల్లాహ్ తాలా ప్రయోజనంను చేర్చుకునుగాకా!. మన ప్రతి అవయవము అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పునది కావలెను. మనం అల్లాహ్ అనుగ్రహాలకు వారసులము అగుదుము గాకా!. అల్లాహ్ తాలాయే మనలను దుష్టుల నుండి కాపాడుగాకా!. నేడు ప్రపంచంలో కొన్ని చోట్ల ఆందోళనకర పరిస్థితులు గలవు. పాకిస్తాన్‌లో, బంగ్లాదేశ్‌లో, ఇతర దేశాలలో, ఇతర ప్రాంతాలలో, ద్వీపములలో, ఆఫ్రికాకు చెందిన కొన్ని దేశాలలో, కొన్ని తప్పుడు సంస్థలు ఆధీనపర్చుకున్న ప్రాంతాలు మొ॥నవి. ఆయా సంస్థలవైపు నుండి దాడులు కూడ జరుగుతున్నాయి. ఈ సంస్థలను చూసి ప్రభుత్వాలే భయపడుతుంటాయి. అందుకే వారి మాటలను అంగీకరిస్తాయి. కావున అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేయవలెను. మనలను దుష్టుల నుండి కాపాడుము. వారితో ప్రతికారం తీర్చుకొనుము. మాతో శత్రుత్వం పెంచుకునే వారికి భిన్నముగా మాకు సహాయంను అందించుము. ఇలా మనం రమజాన్ మాసంలో దుఆలు చేసినట్లయితే అల్లాహ్ తాలా ఒక విప్లవాత్మకమైన మార్పును ఏర్పాటు చేయగలడు. ఆ తరువాత పాకిస్తాన్ మౌల్వీలు, అధికార పక్షంగల నాయకులు, ప్రభుత్వ అధికారులు ఎన్నడు మనకు ఎలాంటి నష్టాన్ని కల్గించలేరు. ఒకవేళ మనం ప్రత్యేకించి అల్లాహ్ ఆస్థానంలో మోకరిల్లినచో, అల్లాహ్ తాలా మనకు సహాయం చేయుటకు వచ్చును. స్నేహం మరియు మిత్రధర్మం హక్కును నెరవేర్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. అనుగ్రహాలను పొందుటకు అత్యంత సులువైన మార్గం దుఆ. స్వచ్ఛమైన దుఆ యొక్క విశిష్టతలు ఆ సమయంలో దు:ఖం కలగడం, ఆందోళనతో కూడిన చింతన ఏర్పడడం. ఒక విధేయత, ఒక వినమ్రత, ఒక తపన ఏర్పడవలెను. మరల ఇలా తెలిపారు. వినయం, చింతన, తపన కల్గిన దుఆ అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాన్ని లాక్కువస్తుంది. ఆమోదించబడి అసలు ఉద్దేశం వరకు చేర్చుతుంది. కాని కష్టమైన విషయమేమనగా, ఇది కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం లేకుండా సాధ్యం కాదు. ఇందుకు చికిత్స ఏమిటనగా, అసంతృప్తి, అయిష్టత ఏర్పడినను నిరంతరం దుఆలు చేస్తూనే ఉండాలి. అంతేగాని వదలి వేయకూడదు. దుఆలలో ఆసక్తి కల్గినను, కలుగక పోయినను దుఆలు చేస్తూనే ఉండాలి. నా కోసం నీవు తప్ప మరెవ్వరు లేరు అని నిరూపించుకోవాలి. మేము ఎక్కడికి వెళ్ళము అని అల్లాహ్‌తాలాతో చెప్పవలెను. నేను మరెవ్వరి వద్దకు వెళ్ళను, వెళ్ళలేను. కావున నేను నీ సన్నిధిలోనే కూర్చుంటాను. నా దుఆలు ఆలకించనంత వరకు నా మనస్సు తృప్తి చెందదు. మరల ఇలా తెలిపారు. బాధలు కల్గిన, సుఖములు కల్గిన అదే విధముగా దుఆలను కొనసాగించాలి. అప్పుడు ఒకానొక సమయంలో బాధకల్గిన లేదా సుఖముగా ఉన్న ఆ దుఆ నిజమైన దుఆ రూపమును దాల్చు స్థితి ఏర్పడుతుంది.

మరల వారు (అ) ఇలా తెలిపారు. భక్తిపరమైన, మనస్పూర్తిగా వెలువడు దుఆల కోసం కూడ దుఆలు చేస్తూండాలి. మరల ఇలా తెలిపారు. చాలా మంది దుఆలు చేస్తుంటారు. వారి మనస్సు అలసిపోతుంది. అందువలన ఏ ప్రయోజనం లేదు అని మాట్లాడుతుంటారు. మరల ఇలా తెలిపారు. నా ఉపదేశమేమనగా, వినమ్రతను ప్రదర్శించడంలోనే శుభములు ఉన్నాయి. మట్టిని జల్లెడ పట్టడం వలనే లాభం ఉంటుంది. ఎందుకనగా ప్రతి లక్ష్యము అక్కడి నుండి ప్రారంభమవుతుంది. లక్ష్యమును చేరుకోవాలనుకున్న, ముత్యాలను సమకూర్చుకోవాలనుకున్నా ప్రయత్నం అక్కడి నుండి మొదలవుతుంది. బంగారాన్ని సేకరించువారికి దాని పద్దతి తెలుసు. సాధారణముగా సేకరించాలనుకునేవారు నదుల అంచుల వెంబడి కూర్చొని ఉంటారు. జల్లెడతో మట్టిని జల్లెడ పడుతూ ఉంటారు. చాలా రోజుల వరకు ఇలా కష్టపడుతూనే ఉంటారు. వందల కిలోలు గాకుండా వేల కిలోల మట్టిని జల్లెడ పడుతుంటారు. అప్పుడు వారికి ఒక తులం లేదా అంతకన్న తక్కువ బంగారం లభిస్తుంది. దానికే వారు ఆనందపడిపోతుంటారు. ఈ విధముగా అల్లాహ్ తాలా సన్నిధిలో మొకరిల్లుతూ ఉండడం వలనే శుభములు దక్కుతాయి. మరల ఇలా తెలిపారు. ఎందుకనగా చివరి లక్ష్యం ఈ ప్రయత్నం వలనే పూర్తిగావించబడుతుంది. ఒకానొక రోజున అతని మనస్సు మరియు నాలుక రెండు ఒకే భావజాలంకు చేరుకుంటాయి. అప్పుడు స్వయముగా భవధీయత, భక్తిపూర్వక దుఆ మాధుర్యంలు జనిస్తాయి. భక్తిపరవశమైన విలాపన చాలా ముఖ్యం. మరల ఇలా తెలిపారు.

రాత్రి వేళ మేల్కొని, ఆసక్తి లేకపోయిన, శ్రద్ధ ఏకీకృతం కాకపోయిన, అసహనం ఏర్పడిన, త్వరత్వరగా నమాజ్ సల్పిన అప్పుడు కూడ, కాని ఆ స్థితిలో కూడ అతడు ఇలా దుఆ చేసినచో, ఓ దైవమా! నా మనస్సు నీ ఆధీనంలోనే ఉన్నది. కావున నీవే నా మనస్సును పరిశుభ్రపర్చుము. నిండు సంకుచిత సమయంలో అల్లాహ్ నుండి విశాల దృక్పథంను ఆశించినచో అట్టి సంకుచిత స్థితిలో నుండి విశాల దృక్పథంను అనుగ్రహించును. అంతేగాక అసంతృప్తి స్థితిలో ఉన్నటు వంటి మనస్సులో కూడ అల్లాహ్ తాలా ఆసక్తి కల్గునట్టి స్థితిగతులను ఏర్పాటు చేయును. ఫలితముగా మనస్సుకు ఉన్నటు వంటి అడ్డుకూడ తొలిగిపోతుంది. భక్తిపరవశమైన విలాపనలు జనిస్తాయి. బంధన స్థితి తెరుచుకొనును. అప్పుడు దుఆ యొక్క ఆవశ్యకత వైపు శ్రద్ధ కల్గడమే కాకుండా మనస్సులో నుండి దుఆలు వెలువడుతాయి. మరల ఇలా తెలిపారు. ఇట్టి సమయమే స్వీకరించబడు సమయం అనబడుతుంది. ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు దుఆ ఆమోదించబడు సమయం వచ్చిందని అర్థం చేసుకొనుము. ఆ సమయంలో ఆత్మ దైవసన్నిధిలో కరిగిపోతూ ఉంటుంది. అప్పుడు ఒక చుక్క పై నుండి క్రిందికి పడుతున్నట్లుగా అనిపిస్తుంది. ఇలాంటి స్థితిలో, భక్తిపరవశమైన విలాపన కొనసాగినచో, అలా మానవుడు కొనసాగిస్తూ ఉన్నచో, అల్లాహ్ తాలా కూడ ఇంకా భక్తిని అనుగ్రహిస్తూనే ఉంటాడు. అప్పుడు దుఆలు స్వీకరించబడు దృశ్యాలు బహిర్గతమవుతుంటాయి.

**(మల్ఫూజాత్ సంపుటి 6, పేజి 93-94, ఎడిషన్ 1984)**

మరల వారు (అ) ఇలా తెలిపారు. మనం పరిచయం చేస్తున్న దైవం ఎంతో కరుణామయుడు, కృపాశీలుడు, పౌరుషం గలవాడు, సత్యవంతుడు, నమ్మకస్తుడు, దీనులపై దయతలుచువాడు. కావున మీరు కూడ నమ్మకస్తులుగా మారండి. అతడు మిమ్ములను కరుణించడం కోసం పూర్తి స్వచ్ఛతతో, విశ్వాసంతో దుఆ చేయండి. ప్రాపంచిక సమస్యలు, అలజడుల నుండి దూరముగా ఉండండి. వ్యక్తిగత తగాదాలకు ధార్మిక రంగు పులుమకండి. దేవుని కొరకు ఓటమిని ఎంచుకోండి. అపజయాన్ని అంగీకరించుకోండి. అప్పుడే గొప్పగొప్ప విజయాలకు మీరు వారసులు కాగలరు.

మరల ఇలా తెలిపారు. చిన్న చిన్న విషయాలు, ప్రాపంచిక ఆకాంక్షల నుండి మిమ్ములను మీరు కాపాడుకోండి. అల్లాహ్ తాలా సాన్నిహిత్యాన్ని పొందదానికి వీటిని వదిలివేయాలి. దేవుని దాసుల హక్కులను చెల్లించువైపు శ్రద్ధ చూపించాలి. సమీప బంధువులవైపు శ్రద్ధ చూపించాలి. తమ మిత్రుల హక్కులను చెల్లించుటకు కూడ శ్రద్ధ చూపాలి. అప్పుడే అల్లాహ్ తాలా హక్కులను చెల్లించుట వైపు ఆసక్తి కల్గుతుంది. ఫలితముగా దుఆలు ఆమోదించబడు దృశ్యాలను కూడ మానవుడు చూస్తాడు. మరల వారు (అ)ఇలా తెలిపారు. మానవునిలో పవిత్రమైన మార్పు ఏర్పడడం దుఆ యొక్క మొదటి అనుగ్రహం. దుఆలు ఆమోదించబడుటకు తప్పకుండా కావలసిన అంశం కూడ పవిత్రమైన మార్పు ఏర్పడడం. కేవలం రమజాన్ మాసంలోనే పవిత్రమైన మార్పు ఏర్పడడం కాదు, శాశ్వితమైన పవిత్ర మార్పు ఏర్పడాలి. అప్పుడు దుఆలు ఆమోదించబడు ప్రభావం మానవునిపై బహిర్గతం అవుతుంది. మరల

వారు (అ) ఇలా తెలిపారు. ఈ మార్పు వలన అల్లాహ్ తాలా కూడ తన విశిష్టతలను అందుబాటులోకి తెచ్చును. అల్లాహ్ విశిష్టతలు మార్పులేనివి. కాని తనను తాను మార్చుకునే వ్యక్తి కోసం ఒక ప్రత్యేక తేజస్సు అనుగ్రహించబడుతుంది. అంతేగాని అల్లాహ్ తాలా సుగుణాలు మార్పు చెందవు. దాని అర్థం అల్లాహ్ తాలా యొక్క కరుణా, అనుగ్రహపు సుగుణాలలో కదలిక మొదలవుతుంది. వాటి ద్వారా మానవునికి ప్రయోజనంను చేకూర్చుతాడు. మరల ఇలా తెలిపారు. ఈ మాటలను ప్రపంచీకులు అంగీకరించరు. ఈ స్థితి మానవునిలో ఏర్పడినప్పుడు, అతడు దేవుని భక్తుడైపోయినప్పుడు అతనికి దేవుడు ఒక నూతన దైవంగా కనిపిస్తాడు. నిజానికి వేరే దైవం ఏది లేదు. కాని నూతన తేజస్సు నూతన రూపంలో మానవునిపై బహిర్గతమవుతుంది. అప్పుడు ఆ ప్రత్యేక తేజస్సు ప్రభావం వలన అట్టి మార్పు చెందిన వ్యక్తి కొరకు ఇతరులకు చేకూర్చనంతటి ప్రయోజనాన్ని చేకూర్చడం జరుగుతుంది.

**(లెక్చర్ సియాల్‌కోట్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 223)**

ఇదే దైవవ్రాత, ఇది ఇలాగే జరుగవలసి ఉన్నప్పుడు, ఏ విధముగా దుఆ చేయబడుతుంది, ఏ విధముగా స్వీకరించబడుతుంది అని కొందరు మాట్లాడుతుంటారు. మరల ఇలా తెలిపారు. ఒకవేళ మంచి మనస్సుతో దుఆ చేసినచో అల్లాహ్ తాలా అట్టి వ్రాతను కూడ మార్చుతాడు. తన నిర్ణయాలను మార్చే శక్తివంతుడు అల్లాహ్ తాలా. దుర్మార్గుడిని సన్మార్గుడిగా మార్చుగలవాడు.

కావున దుఆల వైపు మనం ఎక్కువ శ్రద్ధను చూపించవలసిన అవసరం ఉన్నది. ఈ రమజాన్ మాసంను దుఆల ఆమోదిత రమజాన్ మాసంగా మార్చుకోవాలి. తమలో పవిత్ర మార్పును కల్గించుకొను రమజాన్ మాసంగా మలుచుకోవాలి. ఈ మార్పు తరువాత శాశ్వితముగా మన జీవిత భాగమైపోవాలి. అల్లాహ్ తాలా మనలను శత్రువుల నుండి, వ్యతిరేకుల నుండి రక్షించుగాకా! దుష్టులందరి నుండి కాపాడు గాకా! అల్లాహ్ తాలా ఈ రమజాన్ మాసంను మన జీవితంలో శాశ్విత మార్పును ఏర్పర్చు సాధనంగా మలుచును గాకా!. ఈ పవిత్రమైన మార్పు మన జీవితపు శాశ్విత భాగమైపోవును గాకా!. అల్లాహ్ తాలా ఇట్టి భాగ్యమును కల్గించుగాకా!.

---

(12వ పేజి తరువాత )

ఇవి అల్లాహ్ తాలా వైపు నుండి ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఒక ప్రత్యేక దైవవాణి ద్వారా అవతరింపజేశాడు. ఇది కాకుండా మరెలాంటి అభిప్రాయము ఉన్న, అలాంటి అభిప్రాయం గల వ్యక్తి ఎంతటి వివేక వంతమైన విషయాలు చెప్పినా కూడ అది అసత్యం మరియు అబద్ధమే. మానవుడు కొన్నిసార్లు వివేక వంతమైన విషయాలను మాట్లాడుతాడు. ఖుర్‌ఆన్ కరీం బోధనలను అవి పోలి ఉంటాయి. కాని వాస్తవానికి చూసినచో అవి దైవవాణి ద్వారా అవతరించనందున ఖుర్‌ఆన్ కరీంను విశ్లేషించినట్లుగా వాటిని వివరించలేము. ఫలితముగా అవి కల్పితాలుగా నిలుస్తాయి. అవి తప్పుడు మార్గాల వైపు నడిపిస్తాయి. మరల వారు (అ) ఇలా తెలిపారు.

"ఒక హృదయం కఠినముగా ఉన్నచో దానిని సున్నితముగా మార్చుటకు ఉన్న మార్గం ఖుర్‌ఆన్ కరీంను పదే పదే పారాయణం చేయడం. ఎక్కడైతే దుఆలు వస్తాయో, అక్కడ విశ్వాసుని మనస్సుకూడ నాకు కూడ దేవుని ఈ కరుణా లభించినచో బాగుండును అని కోరుకుంటుంది. ఖుర్‌ఆన్ కరీం యొక్క ఉదాహరణ ఒక తోట లాంటిది. మానవుడు ఒకచోట నుండి ఒక రకమైన ఫలములను, మరొక చోట నుండి మరొక రకమైన ఫలములను సేకరిస్తుంటాడు.

కావున అన్ని స్థానాల నుండి అనువైన స్థితిలో ప్రయోజనం పొందవలెను. అంతేగాని తనవైపు నుండి ఏదుపు ఎందుకు?. అలా కానిచో నీవు నుండి ఒక నూతన విషయం ఎందుకు కల్పించావు? అని ప్రశ్నించబడుతుంది. " ఖుర్‌ఆన్ కరీం ఆదేశాలను ఆచరించుము. అంతేగాని క్రొత్త క్రొత్త దురాచారములను ప్రారంభించకు. ఖుర్‌ఆన్ కరీం ఆదేశాలతో పాటు క్రొత్త దురాచారాలను కలుపకుము. మరల ఇలా తెలిపారు. " ఫలాన పద్ధతిలో ఒకవేళ సూర యాసీన్ చదివినచో మీకు శుభము కల్గుతుంది లేనిచో లేదు అని చెప్పడానికి అల్లాహ్ తాలా కాకుండా మరెవరికైన శక్తి ఉన్నదా?."

**(మల్ఫూజాత్ సంపుటి 6, పేజి 266, ఎడిషన్ 1984)**

ఫలాన సూరహ్‌ను ఇలా చదివినచో శుభములు కల్గుతాయి అని ప్రజలు చెబుతుంటారు. లేదా ఫలాన సమయంలో చదివినిచో శుభములు కల్గును అని అంటారు. ఇలా చదివినిచో కలుగవు అంటారు. వారు (అ) ఇలా తెలిపారు. ఇవన్నియు అసత్యాలు. ఇది అల్లాహ్ తాలా యొక్క గ్రంథం. ఏ విధముగా చదివినా, అర్థం చేసుకోని చదివినచో, అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి చదివినచో, సత్సంకల్పంతో చదివినచో శుభములే శుభములు కల్గును.

కావున మనం పై విధముగానే చదువుతున్నామా? లేదా ? అని పరిశీలించుకోవాలి. ఎన్ని ఆదేశాలను మనం పాటిస్తున్నాము. దుఆలు వచ్చినప్పుడు అలా ఎన్నిదుఆలను మనం మనం కోసం యాచించుటకు ప్రయత్నిస్తున్నాము. చెడును వీడమని ఆదేశించినప్పుడు, ప్రస్తావన వచ్చినప్పుడు ఎన్ని చెడులను మనం వదులుటకు దుఆలు చేస్తున్నాము. ఒకవేళ మనం ఈ విధముగా ప్రయత్నించినచో అప్పుడే మనం ఖుర్‌ఆన్ కరీం బోధనల నుండి నిజమైన ప్రయోజనాన్ని పొందువారలము అవుతాము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా తెలిపారు. "నేను పదే పదే చెబుతున్నాను, ఎలుగెత్తి చాటుతున్నాను. ఖుర్‌ఆన్ మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో స్వచ్ఛమైన అభిమానంను కల్గియుండుము. స్వచ్ఛమైన అనుసరణను అనుసరించడం వలన అది మానవున్ని మహత్యము కలవాడిని చేస్తుంది. "

**(అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పేజి 345)**

మరల వారు (అ) ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ షరీఫ్‌ను అర్థం చేసుకుంటూ చదువుము. అందులోనే అన్ని ఉన్నాయి. మంచి, చెడుల వివరణలు ఉన్నాయి. భవిష్యత్తును గూర్చి సమాచారం ఉన్నది. మొ॥నవి. చాలా బాగా అర్థం చేసుకొనుము. ఎలాంటి ఆరోపణలు చేయడానికి వీలు లేనటువంటి ధర్మమును ఈ గ్రంథము ప్రవేశ పెడుతుంది. ఎందుకనగా దీని శుభములు, ఫలములు తాజతాజగా లభిస్తుంటాయి. "

**(మల్ఫూజాత్ సంపుటి 9, పేజి 122, ఎడిషన్ 1984)**

మరల ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ కరీంకుఉన్నటు వంటి గౌరవం ఏమిటనగా, అల్లాహ్ తాలా అన్ని రకాల జబ్బులకు చికిత్సను తెలిపాడు. అన్ని రకాల శక్తులకు శిక్షణ ఇచ్చాడు. బయటపడిన చెడును దూరం చేయు విధానంను తెలిపాడు. అందుకే ఖుర్‌ఆన్ కరీం పారాయణం చేస్తూ ఉండండి. దుఆలు చేస్తూ ఉండండి. తమ నడవడికను అట్టి బోధనలకు అనుగుణముగా మార్చుకొనుటకు ప్రయత్నించండి. ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేయుట వైపు శ్రద్ధను ఏర్పర్చు మరల ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ షరీఫ్‌ను పారాయణం చేయండి. దేవుని పట్ల ఎన్నడు నిరాశ చెందకండి. విశ్వాసుడు అల్లాహ్ తాలాతో ఎన్నడు నిరాశ చెందడు. ఇది అవిశ్వాసుల లక్షణంలో ఒకటి. అనగా అవిశ్వాసులు అల్లాహ్ పట్ల నిరాశ చెందుతారు. మన దైవం అన్నింటిపై సర్వశక్తిని కల్గియున్నటు వంటి దేవుడు. ఖుర్‌ఆన్ షరీఫ్ అనువాదంను చదువుము. నమాజ్‌లను శ్రద్ధతో చదువుము. నమాజ్ అర్థంను అర్థం చేసుకొనుము. మీ భాషలలో కూడ దుఆలు చేసుకోండి. ఖుర్‌ఆన్ షరీఫ్‌ను ఒక సాధారణ గ్రంథముగా భావించకండి. దానిని దేవుని వాక్యములు గల దైవ గ్రంథముగా భావించి పారాయణం చేయండి. "

**(మల్ఫూజాత్ సంపుటి 3, పేజి 57-58, ఎడిషన్ 2022)**

ఒక విశ్వాసి ఆచరించవలసిన విషయాలు ఇవి. మనం ఈ విధముగా ఆచరించినప్పుడే మనం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహంతో ఖుర్‌ఆన్ కరీం యొక్క బోధనల నుండి ప్రయోజనంను పొందువారము అవుతాము. తమ జీవితాలను చక్కదిద్దు కునేవారము అవుతాము. తమ వారసులను తీర్చిదిద్దుకునే వారలము అవుతాము. ఇలా జరిగినప్పుడే మనం మన లక్ష్యాన్ని చేరుకున్న వారము అవుతాము. ఆ లక్ష్యము మన జన్మయొక్క లక్ష్యము. మన జీవితాలు సఫలీకృతమవుతాయి. మన సంతానం విజయపు మార్గంలో నడుస్తుంది.

కావున ఈ రోజులలో, ప్రత్యేకించి రమజాన్ రోజులలో మనం ఖుర్‌ఆన్ కరీం వైపు శ్రద్ధ చూపినచో, మనం ఈ శ్రద్ధను ఎల్లప్పుడు చూపిస్తామని వాగ్దానం కూడ చేయవలెను. ఎల్లప్పుడు ఖుర్‌ఆన్‌కరీంను పారాయణం చేయుట వైపు శ్రద్ధను చూపుతామని, అందుకు అనుగుణముగా నడుచుకుంటామని, తమ పిల్లలకు కూడ పారాయణం చేయుటవైపు ఆసక్తిని కల్పిస్తామని వాగ్దానం చేయాలి. లేనిచో ఒకసారి ఆమీన్ చేయించిన తరువాత ఇక అంతే సంగతులు అవుతుంది. అలా కాకూడదు. నిజానికి ఖుర్‌ఆన్ కరీం మనకు మార్గదర్శకం చేయునట్టి ఒక గ్రంథం. మనలను ఎల్లప్పుడు సన్మార్గంలో, నిష్టాపరత మార్గంలో నడిపించునట్టి ఒక కార్యాచరణ విధానం. ఇది జరిగినప్పుడే మన జీవితాలు ఎల్లప్పుడు సఫలీకృతమవుతాయి.

అల్లాహ్ తాలా మనకు ఈ రమజాన్ మాసంలో ఖుర్‌ఆన్ పారాయణంతో పాటు ఖుర్‌ఆన్ బోధనలను అర్థం చేసుకునే భాగ్యమును, అందుకు అనుగుణముగా ఆచరించుటకు వాగ్దానం కూడ చేయు భాగ్యమును, . భవిష్యత్తులో కూడ ఈ వాగ్దానమును పూర్తి చేయుటకు ప్రయత్నించు భాగ్యమును, సంవత్సరం మొత్తం ఈ విధానమును మన జీవిత భాగంగా మార్చుకొను భాగ్యమును కల్పించుగాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 4 ఏప్రిల్ 2025, పేజి 2-8)**

**130 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 130వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 26, 27, 28, డిసెంబర్ 2025 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించారు, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

# జుమా ప్రసంగము

**అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మనం రమజాన్ మాసపు రెండవ దశమ భాగంలో ఉన్నాము. అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంకు రమజాన్ మాసంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉన్నదని తెలిపాడు.**

---

**రమజాన్‌లో మనం ఖుర్‌ఆన్ కరీంను చదవడం, వినడం వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతుంటాము. తరావీహ్ కోసం వస్తుంటారు, బోధనలు వినడానికి వస్తుంటారు, ఇళ్ళలో కూడ సాధారణ రోజుల కంటే ఎక్కువగా ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తుంటారు. ఒకవేళ ఎవరైన ఖుర్‌ఆన్ పారాయణంను పూర్తి చేయలేక పోయినా, చివరికి ఈ రోజులలో పారాయణం కోసం కొంత సమయాన్ని అయిన తప్పకుండా కేటాయిస్తారు. ముందుగా రమజాన్ మాసంలో ఒక్కసారి అయిన పారాయణంను పూర్తి చేయడానికి ప్రయత్నించాలి.**

**ఖుర్‌ఆన్‌ను వీడి విజయాన్ని సాధించాలనుకోవడం అసాధ్యం, అజ్ఞానం. ఇలాంటి విజయం ఒక ఆలోచన మాత్రమే. ఇలాంటి విజయం కోసమే ప్రజలు ప్రయత్నిస్తున్నారు. అనుచరుల ఆదర్శప్రాయ జీవితాన్ని తమ ముందు ఉంచుకోండి. చూడండి! వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరిస్తూ, ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యత ఇవ్వడం వలన అల్లాహ్ తాలా వారితో చేసిన వాగ్దానలన్నియు నెరవేర్చబడ్డాయి.**

---

**నేడు ముసల్మానులు చెడిపోయారు, విపత్తును సృష్టిస్తున్నారు. ఒకరు మరొకరి మెడలను నరుకుంటున్నారు. ఆరోపణలు చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు ప్రజలతో యుద్ధాలు చేస్తున్నాయి, ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరేకముగా ఉధ్యమాలు చేస్తున్నారు. పరస్పరం హత్యలు, రక్తపాతాలు ప్రవహింపజేసుకుంటున్నారు. తిరుగుబాటు కొనసాగుతుంది. ఇవన్నియు ఖుర్‌ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా నడుచుకోక పోవడం వలనే జరుగుతున్నాయి.**

---

**అల్లాహ్ తాలా మనకు ఈ రమజాన్ మాసంలో ఖుర్‌ఆన్ పారాయణంతో పాటు ఖుర్‌ఆన్ బోధనలను అర్థం చేసుకునే భాగ్యమును, అందుకు అనుగుణముగా ఆచరించుటకు వాగ్దానం కూడ చేయు భాగ్యమును, . భవిష్యత్తులో కూడ ఈ వాగ్దానమును పూర్తి చేయుటకు ప్రయత్నించు భాగ్యమును, సంవత్సరం మొత్తం ఈ విధానమును మన జీవిత భాగంగా మార్చుకొను భాగ్యమును కల్పించుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ‌జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 మార్చి 2025, ( 14 అమాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మనం రమజాన్ మాసపు రెండవ దశమ భాగంలో ఉన్నాము. అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంకు రమజాన్ మాసంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉన్నదని తెలిపాడు. ఒక ప్రత్యేక సంబంధం ఉన్నట్లు తెలిపాడు. **షహరు రమజాన ల్లజీ ఉన్‌జిల ఫీహిల్ ఖుర్‌ఆను హుదన్ ల్లిన్నాసి వ బయ్యినాతిన్ మిన్ హుదా వల్ ఫుర్‌ఖాన్** (బఖ్రహ్: 186) అనగా ఇది రమజాన్ మాసం. ఈ మాసంలో ఖుర్‌ఆన్‌ను మానవజాతి కొరకు ఒక గొప్ప మార్గదర్శకంగా అవతరింపజేయడం జరిగింది. మరియు స్పష్టమైన సంకేతనాలు గలవు. వాటిలో మార్గదర్శకపు వివరాలు, సత్యాసత్యముల మధ్య గల వ్యత్యాసములకు చెందిన అంశములు గలవు.

అందుకే ఈ మాసంలో ప్రత్యేకించి ఈ గ్రంథమును చదవాలని మనకు శ్రద్ధను కల్పించడం జరిగింది. నేటి కాలంలో ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రియమైన శిష్యుడిగా అల్లాహ్ తాలా అవతరింప జేసిన హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ మనకు ఇటు వైపు శ్రద్ధను కల్పించారు. ఖుర్‌ఆన్ కరీంను ప్రత్యేక శ్రద్ధతో పారాయణం చేయాలని ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకముగా తెలియజేశారు. హ‌జ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం ప్రతి సంవత్సరం అప్పటికి వరకు అవతరించిన ఖుర్‌ఆన్‌ను ఒకసారి తప్పకుండా ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పారాయణం చేయించేవారు. హుజూర్ (స) గారి చివరి సంవత్సరం మాత్రం రెండు సార్లు పారాయణం చేయించారు. **(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్‌ఆన్ బాబ్ కాన జిబ్రాయీలు యఅరుజుల్ ఖుర్‌ఆన్..... హదీస్ 4997)**

ఖుర్‌ఆన్ కరీంకు ప్రధాన్యత అదికూడ రమాజ్ మాసంతో చాలా ఎక్కువగా ఉన్నది. కావున ఈ విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేయడం, ఆలకించడం, బోధనల తరగతులలో పాల్గొనడం వంటి వాటి వైపు శ్రద్ధను చూపించాలి. మన వద్ద మస్జిద్‌లలో ఖుర్‌ఆన్ కరీం బోధనల తరగతులను నిర్వహించడం జరుగుతుంది. తరావీహ్ నమాజ్‌ల ఏర్పాట్లు కూడ ఉన్నాయి. ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేయుట వైపు ఆసక్తిని కల్పించడం జరుగుతుంది. ఎంటిఏలో కూడ ప్రతిరోజు పారాయణ తరగతులు ప్రసారమవుతుంటాయి. వాటిని కూడ వినవలెను. కాని ఆయా తరగతులను విన్న తరువాత ఆచరించుటకు ప్రయత్నించినప్పుడే వాటిని నుండి శుభములను, వాటి నుండి ప్రయోజనాలను పొందవచ్చును.

చాలా మందికి అరబీ చదవడం రాదు. ఖుర్‌ఆన్ కరీంను సరిగ్గా అర్థం చేసుకోలేరు. అలాంటి వారికి అనువాదములు కూడ అందుబాటులో ఉన్నాయి. ఖుర్‌ఆన్ పారాయణంతో పాటు అనువాదంను కూడ చదువుతూ ఉండాలి. ఖుర్‌ఆన్ తరగతులను శ్రద్ధతో వినవలెను. ఖులఫాలు తరగతులలో, జుమా ప్రసంగాలలో, అదే విధముగా పాఠ్యంశములు బోధించిన బోధనలు ఉన్నాయి. వాటి ద్వార మన విజ్ఞానం కూడ పెరుగుతుంది.

కావున ప్రయోజనం పొందాలనుకున్నచో, మనం ఖుర్‌ఆన్ కరీంను చదువుతూ, అందుకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించినప్పుడే ప్రయోజనంను పొందగలము. మరియు రమజాన్ మాసంలో ప్రత్యేకించి అల్లాహ్ తాలా ఇటువైపు శ్రద్ధను కల్పించాడు. కావున ఖుర్‌ఆన్ కరీంను గూర్చి అల్లాహ్ తాలా నేనే ఖుర్‌ఆన్‌ను అవతరింపజేశాను అని తెల్పినాడు. కావున అట్టి ఖుర్‌ఆన్‌ను ప్రత్యేక శ్రద్ధతో పారాయణం చేయవలెను. అందుకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించవలెను. మీరు అలా చేసినప్పుడే ఆ గ్రంథము మీ జీవిత భాగంగా మారుతుంది. కావున అల్లాహ్ తాలా తెల్పినట్లుగా అందులో మార్గదర్శకం ఉన్నది, కావున ఆ గ్రంథానికి అనుగుణముగా ఆచరించినప్పుడే అట్టి మార్గదర్శకంపై మానవుడు నిలబడగలడు, సత్యము, అసత్యముల మధ్యగల వ్యత్యాస విజ్ఞానంతో ప్రయోజనంను పొందవచ్చును.

కావున నేను ముందుగా తెల్పినట్లుగా అనువాదంను మరియు బోధనలను వింటూ, అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి ప్రయత్నించవలెను. ఖుర్‌ఆన్ కరీం ఆదేశాలను, బోధనలను ఆచరించువారము కావలెను. ఒకవేళ కేవలం విన్న తరువాత మర్చిపోయినచో, చదివిన తరువాత ఆసక్తియే చూపకున్నచో మనం ఖుర్‌ఆన్ కరీంను నుండి పొందవలసినన్ని ప్రయోజనాలను పొందలేము.

అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీం యొక్క ప్రారంభ అధ్యాయము బఖరహ్‌లో కూడ ఈ విషయాన్ని గూర్చి శ్రద్ధను కల్పించాడు. 3వ సూక్తిలో ఇలా గలదు. **జాలికల్ కితాబు లా రయిబ ఫీహి హుదన్ ల్లిల్ ముత్తఖీన్** (బఖరహ్: 3) ఇది ఒక గొప్ప గ్రంథము. ఇందులో ఎలాంటి సంశయం లేదు. ధర్మనిష్టాపరులకు ఇది మార్గదర్శకం చేయును. కావున నిష్టాపరతను అవలంభించుటకు, ఒక స్వచ్ఛమైన విశ్వాసిగా మారుటకు ఈ గ్రంథముకు అనుగుణముగా నడుచుకోవడాన్ని అల్లాహ్ తాలా తప్పనిసరిగా చేశాడు. మరియు రమజాన్ మాసంలో నిష్టాపరతను పాటిస్తూ, ఏ విధముగా అల్లాహ్ తాలా సాన్నిహిత్యాన్ని పొందగలము ?, ఒక స్వచ్ఛమైన విశ్వాసిగా కొనసాగు ఆదర్శమును ఏర్పర్చుటకు ఏ విధముగా ప్రయత్నించవచ్చును? ఏ విధముగా మార్గదర్శకం పొందగలము? ఏ విధముగా అల్లాహ్ అనుగ్రహాలకు వారసులము కాగలము? అనే మార్గాలను అన్వేషిస్తూంటాము. మొత్తానికి అల్లాహ్ తాలా తెల్పినాడు. ఒకవేళ మీ లక్ష్యము ఇదే అయినచో మీకు ఈ గ్రంథము ఇవ్వడం జరిగింది. కావున అందుకు అనుగుణముగా నడుచుకొనుము. మీరు అందుకు అనుగుణముగా నడుచుకున్నచో, ఫలితముగా అసంఖ్యాకమైన ప్రయోజనాలను మీరు పొందువారగుదురు. ఇది ఒక చెలిమ అని , ఎవరైతే పవిత్రమైన మనస్సుతో ఈ చెలిమ నుండి ప్రయోజనం పొందాలనుకుంటారో, వారు ఈ చెలిమ నుండి ప్రయోజనం పొందుతారు, వారు నిష్టాపరతలో కూడ ప్రగతి చెందుతారు, వారు మార్గదర్శకం పొందువారిలో పరిగణించబడుతారు అని అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలియజేశాడు. ఎందుకనగా ఈ గ్రంథము ఎలాంటి సంశయం లేని గ్రంథము. ధర్మనిష్టాపరులకు మార్గదర్శకం చేయును.

హ‌జ్రత్ మసీహ్ హౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " దాని (ఖుర్‌ఆన్) అనుగ్రహాలు, శుభముల ప్రవాహం ఎల్లప్పుడు కొనసాగుతూనే ఉంటుంది. పైగా ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలం వలే అన్ని కాలములలో శ్రేష్టముగా, ప్రజ్వరిల్లినట్లుగా ఉండును. "

**(మల్ఫూజాత్ సంపుటి 3, పేజి 57, ప్రచురణ 1984)**

ఒకవేళ మీరు స్వచ్ఛమైన మనస్సుతో ఈ మార్గంను అవలంభించినచో అన్ని రకాల చెడుల నుండి కాపాడబడుతావు, మార్గదర్శకం పొందువారవుతారు, నిష్టాపరతను పాటించిన వారవుతారు అనునది ఈ గ్రంథపు వాగ్దానం. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందుగా తెల్పినట్లుగా ఈ గ్రంథపు అనుగ్రహాలు ఎల్లప్పుడు ప్రవహిస్తూనే ఉంటాయి. ఇందుకు అనుగుణముగా ఎల్లప్పుడు నడుచుకునే వారు అన్ని రకాల చెడుల నుండి కాపాడబడుతారు. దారులలో ముళ్ళ పొదలున్నాయి. అవి మానవున్ని తనవైపు ఆకర్శించుకునేటువంటి, అతన్ని ధర్మం నుండి దూరం చేయుటకు ప్రయత్నించునటు వంటి కొన్ని తప్పుడు విషయాలు. ఇవి తప్పుడు మార్గాల వైపు తీసుకవెళ్ళుతాయి. ఒకవేళ ఖుర్ఆన్ కరీంకు అనుగుణముగా నడుచుకుంటూ, ఆచరించుకుంటూ ఉన్నచో మనం వాటి నుండి కాపాడబడుతాము.

కావున మనం ఈ విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. రమజాన్‌లో మనం ఖుర్ఆన్ కరీంను చదవడం, వినడం వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతుంటాము. తరావీహ్ కోసం వస్తుంటారు, బోధనలు వినడానికి వస్తుంటారు, ఇళ్ళలో కూడ సాధారణ రోజుల కంటే ఎక్కువగా ఖుర్ఆన్‌ను పారాయణం చేస్తుంటారు. ఒకవేళ ఎవరైన ఖుర్ఆన్ పారాయణంను పూర్తి చేయలేక పోయినా, చివరికి ఈ రోజులలో పారాయణం కోసం కొంత సమయాన్ని అయిన తప్పకుండా కేటాయిస్తారు. ముందుగా రమజాన్ మాసంలో ఒక్కసారి అయిన పారాయణంను పూర్తి చేయడానికి ప్రయత్నించాలి. నేను ముందుగా తెల్పినట్లుగా ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంను చూసిన కూడ హుజూర్ (స) రమజాన్ మాసంలో ప్రత్యేకించి ఒకసారి పారాయణంను పూర్తి చేసేవారు. హ్రజత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం హుజూర్ (స)తో పారాయణం చేయించేవారు. కావున ప్రయోజనం పొందడం కోసం, ఇట్టి సాంప్రదాయం ప్రకారం ఆచరించడం కోసం, అట్టి అనుగ్రహాన్ని పొందడం కోసం మనం ఒక్కసారి అయిన పారాయణంను పూర్తి చేయవలెను. ఇక రెండవ విషయానికి వచ్చినచో అనువాదంను మరియు విశ్లేషణలను కూడ చదవవలెను. అరబి రానివారు, అరబ్ దేశీయులకు కాకుండా ప్రపంచ దేశాల ప్రజలలో అధికులకు అరబి భాష రాదు. కావున కనీసం వారు అనువాదంనైన చదువుతూ అర్థం చేసుకొనుటకు ప్రయత్నించవలెను. నేను గత జుమా ప్రసంగంలో తెల్పినట్లుగా ఖుర్ఆన్ బోధనలకు అనుగుణంగా నడుచుకొనుటకు కొన్ని నోట్స్ తయారు చేసుకోవలెను. తద్వారా మనం వాటిపై ఆచరించువారము, మార్గదర్శకం పొందువారము అవుతాము. మంచి చెడుల సరైన అవగాహన కూడ మనకు కల్గుతుంది. సరైన మార్గదర్వకం కూడ తెలుస్తుంది. నిష్టాపరతకు చెందిన సరైన మార్గాలు కూడ తెలుస్తాయి. ఆపై మనం ఆచరిస్తూ అల్లాహ్ తాలా అనుగ్రహాల నుండి ప్రయోజనం పొందువారము అవుతాము.

కొందరు ఖుర్ఆన్ కరీం చాలా కష్టమైన గ్రంథముగా భావిస్తుంటారు, అర్థం చేసుకుంటారు. కాని అల్లాంహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. వలఖద్ యస్సర్‌నల్ ఖుర్ఆన లిజ్జిక్‌రి ఫహల్ మిన్ ముృద్దకిర్ (ఖమర్:18) నిశ్చయముగా మేము ఖుర్ఆన్‌ను హితోపదేశం కొరకు సులువైనదిగా అవతరింపజేశాము. కావున హితోపదేశం పొందువారెవరైన ఉన్నారా?.

ఇది అల్లాహ్ తాలా వాగ్దానం. ఇది మానవులను సృష్టించిన సృష్టికర్త యొక్క వాగ్దానం. అతనికి మానవుని స్వభావము తెలుసు, పరిస్థితులు తెలుసు, సామర్థ్యములు తెలుసు. మరల ఇలా తెలిపాడు. నేను ఖుర్ఆన్ కరీంలో సులువైన బోధనలను అవతరింపజేశాను. అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు మీరు ఎలాగైన ప్రయత్నించవలసి ఉంటుంది. ఒకవేళ మీరు ప్రయత్నించినచో మీరు విజయాన్ని పొందుతారు. అందుకు అనుగుణముగా నడుచుకున్నవారిగా పరిగణింప బడుతారు. కావున అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు మీరు మీ వైపు నుండి పూర్తి స్థాయిలో ప్రయత్నించండని మీకు హితోపదేశం చేస్తున్నాము. అంతేగాని నామమాత్రపు ముసల్మానులు కాకండి.

మనము, ప్రత్యేకించి అహ్మదీయులు కేవలం ఇలాంటి వాగ్దానాలు చేయకూడదు. ఎందుకనగా మనం నామమాత్రపు ముసల్మానులము కానే కాదు. వాస్తవానికి మనం నేటి కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్‌ను విశ్వసించాము. అల్లాహ్ తాలా సాన్నిహిత్యాని పొందడానికి మనం విశ్వసించాము. అల్లాహ్ తాలా యొక్క భవిష్యవాణుల ప్రకారం అవతరించినటు వంటి వ్యక్తిని, అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకుంటూ, వాటిని పూర్తి చేయడం కోసం విశ్వసించాము. కావున మనం విశ్వసించినప్పుడు ఖుర్ఆన్ కరీం ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవలసి ఉంటుంది. ఒకవేళ మనం అలా నడుచుకోనిచో, మనం బైఅత్ చేశామని చెప్పుకోవడం నిష్ప్రయోజనమే అవుతుంది.

అల్లాహ్ తాలా ఇలా తెలియజేశాడు. నేను ఈ ఖుర్ఆన్ కరీంను సులువైనదిగా చేశాను. మానవ స్వభావాన్ని దృష్టియందుంచుకొని ఎంతో తేలికైన విధానంలో హితోపదేశం చేశాను. వాటిపై ప్రతి మానవుడు ఎంతో సులువుగా ఆచరించవచ్చును. విధి విధానాలను పేర్కొన్నాను. చట్టాలను ప్రస్తావించాను. ప్రార్థనల విధానాలను తెలిపాను. ఆర్థిక, సామాజిక ఆదేశాలను మరియు పరస్పర సత్సంబంధాలను ఎలాపాటించాలనే విషయాలను తెలియజేశాను. తద్వారా మీరు వాటిని అనుసరించెదరు. ఫలితముగా మీ జీవితం కూడ చాలా ప్రశాంతంగా కొనసాగుతుంది. మీ పరిసర ప్రాంతాలు కూడ శాంతియుతముగా ఉంటాయి. మీరు అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులవుతుంటారు. కావున మనలో ప్రతి ఒక్కరు ఈ విషయాలను అర్థం చేసుకోవాలి. ఒకవేళ మనం ఈ విషయాలను అర్థం చేసుకున్నచో మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులము అవుతాము. మన కటుంబ వ్యవస్థలు కూడ మేరుగు పడుతాయి. సమాజంలో మన సంబంధాలు సరిగ్గా ఉంటాయి. ఆ తరువాత మన మేధోపరమైన శక్తి, సామార్థ్యములలో అభివృద్ధి జరుగుతుంది. విజ్ఞత పెరుగుతుంది. అల్లాహ్ తాలా పట్ల అవగాహన కల్గుతుంది. అటు వైపు మన ఆసక్తి పెరుగుతుంది.

అహ్మదీయులమైన మనం ఎంతో అదృష్టవంతులము. నేటి కాలంలో మనకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించు భాగ్యం లభించింది. వారిని అల్లాహ్ తాలా న్యాయనిర్ణేత, ధర్మకర్త రూపాలలో అవతరింప జేశాడు. వారు (అ) ఖుర్ఆన్ కరీం యొక్క ఆధ్యాత్మిక బోధనల ఖజానను మనకు అందించారు. అసంఖ్యాకమైన ఖుర్ఆన్ కరీం అభ్యుదయమైన విషయాలను మనకు అందించాడు. కొన్ని సందర్భాలలో అర్థం కూడ చేసుకోలేని ఎంతో స్పష్టమైన ఆదేశాల నిగూడతలను కూడ మన క్రమశిక్షణ కోసం ఎంతో విశ్లేషణాత్మకముగా తెలియజేస్తూ మనకు అందించారు. కావున నేను సులువైనదిగా అవతరించాను అని అల్లాహ్ తాలా తెల్పినచో, దాని అర్థం సులువుగా వివరించుటకు అల్లాహ్ తాలా అనేకానేక సందర్భాలలో ఉపాధ్యాయులను కూడ పంపించాడు. నేటి కాలంలో విజ్ఞాన, వివేక వికాసంల ద్వారములు తెరవడం కోసం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అవతరింపజేశాడు. వారు మన కోసం అన్నింటిని సులభతరం చేశారు. అయినా కూడ మనం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి విశ్లేషణలను, అర్థాలను, ఖుర్ఆన్ షరీఫ్ వివరణలను అర్థం చేసుకోని, అందుకు అనుగుణముగా నడుచుకోనిచో మనం దురదృష్టవంతులము అవుతాము. అల్లాహ్ తాలా నేటి కాలంలో తన వాగ్దానం మేరకు మరియు ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం ఒక ప్రతినిధిని పంపించాడు. కావున అతనిని విశ్వసించడం, అతని మాటలను ఆలకించడం, వారు చేసిన ఖుర్ఆన్ కరీం విశ్లేషణలను అర్థం చేసుకుంటూ, అందుకు అనుగుణముగా నడుచుకోవడం నేడు మన బాధ్యత. మనం ఈ బాధ్యతలను నెరవేర్చినప్పుడే మనం మన జీవితాలను సఫలీకృతం చేసుకున్నవారము అవుతాము.

అవియే కాకుండా ఖలీఫాలు కూడ విశ్లేషణలు చేశారు. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు తఫ్సీరే కబీర్‌ను రచించారు. సుమారుగా ఖుర్ఆన్ సగ భాగంను విశ్లేషించారు. అదియే కాకుండా ఇతర అనువాధాలు, విశ్లేషణలు ఉన్నాయి. తఫ్సీరే సఘీర్‌లో కూడ చాలా వివరణాత్మకముగానే ఉన్నది. ఇవి చాలా ప్రాముఖ్యత కల్గిన విషయాలు, గ్రంథాలు. వీటిలో ఆదేశాలు చాలా స్పష్టముగా వివరించబడ్డాయి. ఆంగ్లంలో కూడ వాటిని అనువాదించడం జరుగుతుంది. అరబిలో కూడ అనువదించడం జరుగుతుంది. వివిధ భాషలలో, జర్మనీలో కూడ అనువదించడం జరుగుతుంది. ఇటువైపు మనం ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. రమజాన్‌మాసంలో మనం ఖుర్ఆన్ కరీం వైపు ప్రత్యేక శ్రద్ధను చూపించినట్లుగా, ఒకసారి పారయణంను పూర్తి చేయుటకు ప్రయత్నించినట్లుగా, ఆయా సూక్తుల అర్థాలను, భావాలను తెలుసుకొనుటకు కూడ ప్రయత్నించవలెను. అంతేగాకుండా ఆదేశాలను అన్వేషిస్తూ ఉండాలి. వాటిని అన్వేషిస్తూ వాటిని తమ జీవితపు భాగంగా మార్చుకొనుటకు ప్రయత్నించవలెను. అంతేగాని ఖుర్ఆన్‌కరీంను ప్రేమించినంత మాత్రమున సరిపోదు. జాగ్రతగా దాచిపెట్టడం వలన ప్రయోజనం ఉండదు. నోసటికి హత్తుకోవడం వలన లాభం ఉండదు.

పిల్లలు పారయణం పూర్తిచేసినారని నా వద్దకు వస్తుంటారు. వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, వారు తమ పిల్లలకు ఖుర్ఆన్‌ను చదివించడం నేర్పి ఒక బాధ్యతను పూర్తి చేశారు. కాని ఇకపై వారు ఖుర్ఆన్‌ను క్రమం తప్పకుండా పారయణం చేయాలనే ఆసక్తిని కల్పించు బాధ్యత మిగిలి యున్నది. తల్లిదండ్రులు స్వయముగా పారయణం చేస్తున్నట్లయితే పిల్లలలకు ఇటు వైపు ఆసక్తి కల్గుతుంది. వారు స్వయముగా క్రమం తప్పకుండా ఖుర్ఆన్ కరీం పారాయణం వైపు శ్రద్ధ చూపినచో పిల్లలు కూడ తమ తల్లి దండ్రులు పారాయణం చేస్తున్నారని చూసి పారాయణం చేస్తుంటారు.

స్వయముగా అనువాదంను, విశ్లేషణలను చదువుటకు ప్రయత్నించాలి, తద్వార ఎలాంటి ఆదేశాలు ఉన్నాయో తెలుస్తుంది. అప్పుడు పిల్లలు ఏదైన ప్రశ్న వేసినప్పుడు వారికి సమాధానం కూడ ఇవ్వవచ్చును. కొంత మంది పిల్లలు చిన్న చిన్న ప్రశ్నలు

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

వేస్తుంటారు. వీటి సమాధానం ఏమిటి? అని తల్లిదండ్రులు వ్రాసి పంపిస్తుంటారు. నిజానికి ఒకవేళ అనువాదంను, విశ్లేషణలను కొద్దిగా చదివినా కూడ తల్లిదండ్రులు స్వయముగా సమాధానం ఇవ్వగల్గుతారు. ఇతరుల సహాయం వారికి అవసరమే ఉండదు.

ఈ బాధ్యత ఇప్పుడు తల్లిదండ్రులపై ఉన్నది. ఆమీన్ కార్యక్రమము తరువాత వారి బాధ్యత ఇంకా పెరిగిపోతుంది. అల్లాహ్ గ్రంథము, మార్గదర్శకపు గ్రంథము, దైవజ్ఞానం నిండిన గ్రంథమును అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించాడు. మనం దానిని మన పిల్లలతో చదివించాలి. ఆ గ్రంథ అంభిమానంను వారి మనస్సులో నాటవలెను. మనం ఆ గ్రంథం పట్ల అంభిమానంను చూపుతున్నప్పుడే పిల్లల మనస్సులో కూడ అభిమానం ఏర్పడుతుంది. కావున ప్రతి అహ్మదీయుడు ఈ విషయంలో చింతించవలెను. అనగా సభ్యులు మరియు వారి భార్యపిల్లలు కూడ ఖుర్ఆన్ కరీంను చదవడం, పారాయణం చేయడం వైపు శ్రద్ధ చూపవలెను. అనువాదంను చదవవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విశ్లేషణలను చదవవలెను. నేను ముందుగా తెల్పినట్లుగా ఖలీఫాల విశ్లేషణలను చదవవలెను. వినవలెను. ఆడియోలు కూడ వస్తుంటాయి, ఎంటిఏలో కూడ ప్రసారాలు జరుగుతుంటాయి. ఒకవేళ మనం ఖుర్ఆన్ కరీంను ఈ విధముగా చదవనిచో చింతించవలసిన ఆంశం. కేవలం అహ్మదీయులుగా మారి మనం బైఅత్ హక్కును చెల్లించామా? లేదా ఏ లక్ష్యసాధన కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారో ఆ లక్ష్య సాధనను మనం సాధించినామా అని ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలించుకోవాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. “ అధిక ముసల్మానులు ఖుర్ఆన్ కరీంను విడిచిపెట్టారనడం సత్యమే. అయినా కూడ ఖుర్ఆన్ షరీఫ్ యొక్క శుభములు, తేజస్సులు, ప్రభావాలు ఎల్లప్పుడు సజీవంగా, తాజతాజగా వెలువడుతూనే ఉంటాయి. కావున నేను నేటి కాలంలో ఇట్టి నిదర్శనం కోసమే అవతరింప బడ్డాను. ” మరల వారు ఇలా తెలిపారు. నేటి కాలంలో నేను నిదర్శనం కోసం పంపబడ్డాను. “ అల్లాహ్ తాలా ఎల్లప్పుడు సమయానికి అనుకూలంగా తమ దాసులను వాటిని బలపర్చడం కోసం, సాక్ష్యం కోసం పంపిస్తుంటాడు. ఎందుకనగా అతడు వాగ్దానం చేశాడు. **ఇన్నా నహ్ను నజ్జల్న జ్జిక్ర వ ఇన్నా లహూ లహాఫిజూన్** (హజర్: 10)అనగా నిస్సందేహముగా మేమే ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్)ను అవతరింపజేశాము మరియు మేమే ఈ గ్రంథాన్ని కాపాడుకుంటాము.

కావున ప్రతి అహ్మదీయుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మనకు ఖుర్ఆన్ కరీం శుభముల వలనే సర్వం లభించనున్నాయి. కావున మనం ఖుర్ఆన్ వైపు చాలా ఎక్కువగా శ్రద్ధను చూపవలసి ఉన్నది.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. “ ఖుర్ఆన్‌ను వీడి విజయాన్ని సాధించాలనుకోవడం అసాధ్యం, అజ్ఞానం. ఇలాంటి విజయం ఒక ఆలోచన మాత్రమే. ఇలాంటి విజయం కోసమే ప్రజలు ప్రయత్నిస్తున్నారు. అనుచరుల ఆదర్శప్రాయ జీవితాన్ని తమ ముందు ఉంచుకోండి. చూడండి! వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరిస్తూ, ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యత ఇవ్వడం వలన అల్లాహ్ తాలా వారితో చేసిన వాగ్దానలన్నియు నెరవేర్చబడ్డాయి. స్వతంత్ర్యముగా బయటకి వెళ్ళలేని పరిస్థితిలో ఉండి, రారాజులవుతామని ప్రకటనలు చేస్తున్నారని ఆరంభములో వ్యతిరేకులు హేళన చేసేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో మునిగిపోయి శతబ్ధాలుగా వారికి దక్కని భాగ్యాన్ని పొందారు. ”

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 157, ఎడిషన్ 1984)**

మనకు విజయపు మార్గములను చూపించునది ఖుర్ఆన్ కరీం బోధనలే అనే విషయాన్ని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఒకవేళ మనం ఈ గ్రంథము బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో, మరియు అల్లాహ్ తాలా సామిప్యతను పొందడానికి ప్రయత్నించినచో దీని ద్వారనే మనకు విజయాలు లభిస్తాయి.

ఒక కథనములో ఇలా గలదు. హజ్రత్ అబూ మూసా రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ విశ్వాసి అయితే ఖుర్ఆన్ కరీంను పారాయణం చేస్తూ, అందుకు అనుగుణముగా నడుచుకుంటాడో అతని ఉదాహరణ రుచికరమైన ఫలములను, సువాసనను అందించు వృక్షమును పోలి ఉండును. ఏ విశ్వాసి అయితే ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయకుండా, బోధనలకు అనుగుణముగా నడుచుకుంటాడో అనగా ఇతరుల వద్ద నుండి తెలుసుకోని అందుకు అనుగుణముగా నడుచుకుంటాడో అతని ఉదాహరణ ఖర్జూర వృక్షమును పోలి ఉండును. దాని ఫలము రుచికరముగానే ఉంటుంది కాని ఎలాంటి సువాసనను కల్గియుండదు. అదే విధముగా ఖుర్ఆన్ కరీంను పారాయణం చేసి, ఆచరించకుండా ఉన్న వ్యక్తి సువాసన గల మొక్కను పోలిఉండును. వాసన బాగున్నప్పటికి రుచి చెడుగా ఉంటుంది. అదే విధముగా ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయని, ఆచరించకుండా ఉన్న వ్యక్తి దుర్గంద మొక్కను పోలి ఉండును. వాసన దుర్గందంగా వచ్చును, రుచి కూడ చేదుగా ఉండును.

**(సహి బుఖారి కితాబుల్ అత్అమతు బాబ్ జికరు త్తామ్ హదీస్ 5427)**

మొత్తానికి మనం ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయాలని, అందుకు అనుగుణముగా ఆచరిస్తూ ఉండాలని ఎంతో వివరముగా తెల్పడం జరిగింది. మనం ఆయా బోధనలకు అనుగుణముగా ఆచరించినచో సువాసన నిచ్చు వృక్షమును పోలి ఉండెదము. దాని ఫలములు సువాసనగా ఉండును. మరియు రుచి కూడ చాలా బాగుండును. ఇది ఎంతో అందమైన ఉపమానం.

కావున ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, రుచికరమైన పదార్ధములను, సువాసనిచ్చు ఫలములను, తీపి దనం గల ఫలములను, నోరూరించే ఫలములను మానవుడు పదే పదే తినాలని కోరుకుంటాడు. ఇది మానవుని స్వభావం. కావున అదే విధముగా ఖుర్ఆన్ కరీంను కూడ పదే పదే పారాయణం చేయాలని, అర్థం చేసుకోవాలనే ఆకాంక్ష కూడ పెరుగుతూ ఉండాలి. మనం ఇలా ప్రయత్నించినప్పుడే కేవలం మనం మాత్రమే ప్రయోజనం పొందడం కాకుండా, మన పిల్లలకు మరియు మన పరిసర ప్రాంతీయులకు కూడ ప్రయోజనాన్ని చేకూర్చువారము అవుతాము. ఇలాంటి వారే ధార్మికతలో ప్రగతి సాధించినవారు అనబడుతారు. ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకునేవారు, మార్గదర్శకం పొందువారు, ప్రపంచానికి ప్రయోజకులుగా మారుతుంటారు. వారి నుండి ప్రపంచం ప్రయోజనం పొందుతుంది. వారు కూడ స్వయముగా శాంతియుత జీవనాన్ని జీవిస్తూంటారు. ప్రపంచానికి కూడ శాంతియుత వాతవరణాన్ని కల్పించినవారు అవుతారు. ఇలాంటి తల్లిదండ్రులు తమ పిల్లల హక్కులను నెరవేర్చినవారు అవుతారు. వారు తమ పొరుగు వారి హక్కులను కూడ చెల్లించు వారు అవుతారు. తమ ప్రాపంచిక కార్యకలాపాలలో, తమ పరిసర ప్రాంతాలలో ఇతరుల హక్కులను చెల్లించు వారు అవుతారు. ఎందుకనగా వారు ఖుర్ఆన్ కరీం సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఆచరిస్తున్నారు. వారు తమ ప్రార్థనల హక్కులను చెల్లించుస్తుంటారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఇలాంటి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉదాహరణగా నిలుస్తారు, ఫలితముగా పిల్లలు కూడ వారిని తమ మార్గదర్శకులుగా భావిస్తుంటారు. భార్యలు కూడ తమ భర్తలను ఆదర్శప్రాయులుగా భావిస్తుంటారు. అప్పుడు ధార్మికతతో కూడిన మరియు పుణ్య ప్రభావిత వాతవరణం ఇళ్ళలో నెలకొంటుంది. అలాంటి ఇళ్ళలో అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలు ఎల్లప్పటికి కురుస్తూనే ఉంటాయి.

అల్లాహ్ తాలా వాగ్దానం చేసినటుల్గఆ ఖుర్ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా నడుచుకున్నప్పుడేడ వారికి మార్గదర్శకం లభిస్తుంది. వారికి మార్గదర్శకం లభించినచో మీరు మీ జీవితాలలో ఒక విప్లవాన్ని ఎంతో స్పష్టముగా, ప్రతీష్టాత్మకముగా వీక్షించేదరు. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా తెల్పినాడు. కావున ఈ గ్రంథాన్ని పారాయణం చేయడం వైపు, అర్థం చేసుకోవడం వైపు, అందుకు అనుగుణముగా నడుచుకోవడం వైపు మనం చాలా శ్రద్ధను కనబర్చాలి.

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఒక వ్యక్తి తన ఇంటిలో నిరంతరం ఖుర్ఆన్ పారాయణం చేయకున్న, అనువాదంను చదవకున్న, దానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించకున్న కూడ ప్రజల నుండి వాటిని గూర్చి విన్నప్పుడు. హుజూర్ (స) తెల్పినట్లుగా ప్రజల నుండి అతడు విన్నప్పుడు, ఖుర్ఆన్ కరీం తరగతులలో విన్నప్పుడు, ఉపన్యాసములలో విన్నప్పుడు, ఆ బోధనలను గూర్చి చర్చించినప్పుడు విని, వాటికి అనుగుణముగా నడుచుకొనుటకు ప్రయత్నించినచో, ఖుర్ఆన్ కరీం ఆదేశాలకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించినచో, ఇట్టి సత్కార్యమును వలన కూడ అతడు ఖుర్ఆన్ కరీంను పారాయణం చేసినప్పుడు వచ్చే అనుభూతిని పొందనప్పటికి, ఎంతో కొంత ప్రయోజనాన్ని పొందుతూ ఉంటాడు. దాని సువాసన నుండి ప్రయోజనాన్ని పొందు తుంటాడు. కాని ఎవరైతే ఇతరులకు చూపించడానికి పారాయణం చేస్తుంటారో, ఆయా బోధనలకు అనుగుణముగా ఆచరించరో, వారు ఆయా బోధనల నుండి ఎలాంటి ప్రయోజనాన్ని పొందలేరు. ఖుర్ఆన్ ను పారాయణం చేయని వ్యక్తి, అందుకు అనుగణముగా ఆచరించని వ్యక్తి, అలాంటి వ్యక్తుల జీవితం కపట విశ్వాసుల జీవితం కంటే దుర్భరముగా ఉంటుంది. నేను ముసల్మానుడిని అని అతను కేవలం నోటి మాటకు చెందిన వాగ్దానం చేస్తాడు. కాని ఇస్లామీయ బోధనలపై ఏ మాత్రం ఆచరించడు. ఎందుకనగా ఖుర్ఆన్ కరీం బోధనలను తెలుసుకోకుండా, ఖుర్ఆన్ కరీం ఆదేశాలను అర్థం చేసుకోకుండా ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా నడుచుకోవడానికి సాధ్యం కాదు. కావున మనం ఖుర్ఆన్‌ను తప్పకుండా పారాయణం చేయాలి అనే విషయానికి మనం చాలా ప్రాధాన్యతను ఇవ్వాలి. అందుకు అనుగుణముగా ఆచరిస్తూ ఉండాలి. తద్వార మనం కూడ దాని సువాసనను పొందు వారము అవుతాము. సువాసనను వ్యాపింప జేయువారము అవుతాము. కేవలం సువాసనను పొందడమే కాకుండా సువాసనను వ్యాపింప జేయువారము కూడ అవుతాము.

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ అనష్ రజియల్లాహు తాలా ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రజలలో నుండి కొంద మంది దైవజనులు ఉంటారు. కథకుడు ఇలా తెలిపాడు. ఈ విషయమై మేము దైవ ప్రవక్త (స)ను ఓ దైవ ప్రవక్తా! దైవజనులు ఎవరు ? అని అడిగి తెలుసుకున్నాము. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయువారు దైవజనులు. అల్లాహ్ యొక్క ప్రత్యేక దాసులుగా పిలువబడుతారు. అనగా ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేయువారు. అందుకు అనుగుణముగా ఆచరించువారు దైవజనులు అనబడుతారు. **(సునన్ ఇబ్నే మాజా, అబువాబుల్ కితాబుసున్నతు బాబ్ ఫజల్ మన్ తఅల్లముల్ ఖుర్‌ఆన్.... హదీస్ 215)**

హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపినారు. ఖుర్‌ఆన్ కరీం బోధనలకు అనుకూలంగా జీవించువారే విజయాన్ని పొందుతారు. ఖుర్‌ఆన్ కరీంను వీడి విజయాన్ని సాధించడం అసాధ్యం. నేను కొంత కాలం క్రితం జుమా ప్రసంగాలలో ఖుర్‌ఆన్ కరీంను గూర్చిన హ్రజత్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలను వినిపించాను. జుమా ప్రసంగాల పరంపర కొనసాగింది. ఎంతో స్పష్టముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు తెల్పిన ఆయా విషయాలను నేను మీ ముందు ప్రస్తావించాను. ఇక్కడ కూడ నేను సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించుతున్నాను. హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఒకవేళ జీవిత సాఫల్యాన్ని పొందాలనుకున్నచో ఖుర్‌ఆన్ ఆచరణల రహితముగా సాధ్యం కాదు. ఒకవేళ ముసల్మానుడిగా వాగ్దానం చేసిన తరువాత, చేతిలో ఖుర్‌ఆన్ కరీం లేనిచో, ఖుర్‌ఆన్ బోధనలకు అనుగుణముగా ఆచరణలేనిచో ముసల్మానుడివి అయినా కూడ ఎలాంటి ప్రయోజనం మీకు లభించదు.

కావున ప్రతి అహ్మదీయుడు తమ జీవిత సఫల్యములను సాధించుకొనుటకు ఈ బోధనలను ఆచరించి చూడవలెను. ఫలితముగా ధర్మము కూడ చక్కదిద్దబడుతుంది. ప్రపంచం కూడ లభిస్తుంది.

నేడు ముసల్మానులు చెడిపోయారు, విపత్తును సృష్టిస్తున్నారు. ఒకరు మరొకరి మెడలను నరుకుంటున్నారు. ఆరోపణలు చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు ప్రజలతో యుద్ధాలు చేస్తున్నాయి, ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరేకముగా ఉద్యమాలు చేస్తున్నారు. పరస్పరం హత్యలు, రక్తపాతాలు ప్రవహింపజేసుకుంటున్నారు. తిరుగుబాటు కొనసాగుతుంది. ఇవన్నియు ఖుర్‌ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా నడుచుకోక పోవడం వలనే జరుగుతున్నాయి.

చెప్పడానికి ఇరుపక్షాల వారు వాగ్ధానాలు చేస్తుంటారు. ఇరు పక్షాల వారి చేతిలో ఖుర్‌ఆన్ గలదు. కాని ఇరువురు ఖుర్‌ఆన్ బోధనల నుండి దూరంగా ఉన్నారు. ఒకవేళ ఖుర్‌ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ఇలాంటి దృశ్యాలు కనిపించేవి కావు. ఆయా బోధనలకు అనుగుణముగా నడుచుకోవడం కోసమే అల్లాహ్ తాలా నేటి కాలంలో తన ప్రతినిధిని పంపించాడు. పంపించబడిన ప్రతినిధిని స్వీకరించుటకు వీరు సిద్ధముగా లేరు. ఒకవేళ వారు స్వీకరించనిచో మన మార్గదర్శకం కోసం అల్లాహ్ తాలా అవతరింపజేసిన అట్టి ఖుర్‌ఆన్ నుండి వారు ప్రయోజనాలను పొందలేరు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఖుర్‌ఆన్ షరీఫ్ సత్యశుభములకు చెలిమ వంటిది మరియు మోక్షానికి సత్యమార్గం. ఖుర్‌ఆన్ షరీఫ్‌కు అనుగుణముగా నడుచుకోకపోవడం ఇది ఆయా ప్రజల తప్పిదం. ఆచరించుటకు సిద్ధముగా లేని వారిలో ఒక వర్గీయులకు ఖుర్‌ఆన్‌పైనే పూర్తి విశ్వాసం లేదు. వారు దానిని దైవ గ్రంథముగా భావించడం లేదు. ఇలాంటి వారు చాలా దూరంలో ఉన్నారు. కాని ఇది దైవ గ్రంథము అని, మోక్షమునకు మార్గమును చూపు గ్రంథమని విశ్వసించిన ప్రజలు కూడ ఈ గ్రంథముకు అనుగుణముగా నడుచుకోనిచో ఇది ఎంతటి ఆశ్చర్యకరం మరియు ఆవేధనకరం. వారిలో చాలా మంది తమ జీవితంలో ఒక్కసారి కూడ ఖుర్‌ఆన్ కరీంను చదవని వారు ఉన్నారు. ఇలాంటి వ్యక్తులు, దైవ గ్రంథం నుండి ఇంత నిర్లక్ష్యముగా ఉండేవారు, సోమరులు వీరి ఉదాహరణను ఇలా తెల్పవచ్చును. ఒక వ్యక్తికి ఫలాన చెలిమ ఎంతో స్వచ్ఛమైనది, తీయనైనది, ప్రయోజనకరమైనది, దాని నీరు అనేక రోగాలకు ఉపశమనంను, స్వస్థతను చేరుకుర్చుతుంది అని తెలిసి కూడ, అతనికి గట్టి నమ్మకం ఉన్నప్పటికి కూడ, అంతటి నమ్మకం ఉన్నప్పటికి, దాహంతో ఉన్నప్పటికి, అనేక రోగాలతో సతమవుతున్నప్పటికి అతడు ఆ చెలిమ వద్దకు వెళ్ళకుండా కూర్చున్నచో దీనిని అతడి దురదృష్టం, మూర్ఖత్వం అని అంటారు. అతడు ఆ చెలిమపై నోరుపెట్టి కడుపు నిండా నీరు త్రాగవలసి ఉండెను. దాని తియ్యదనం మరియు స్వస్థత నిచ్చు నీటి నుండి లాభమును పొందవలసి ఉండెను. కాని అతడు తెలిసి కూడ ఒక అజ్ఞాని వలే దాని నుండి దూరంగా ఉన్నాడు. మరణం వచ్చి తీసుకవెళ్ళేవరకు దూరంగానే ఉంటాడు. " జీవితపు చివరి క్షణాల వరకు కూడ వారికి ఖుర్‌ఆన్ శుభములు అంటే ఏమిటో తెలియదు. మరల ఇలా తెలిపారు. "అలాంటి వ్యక్తి పరిస్థితి ఎంతో దుర్భరం మరియు విచారకరమైనది. నేడు ముసల్మానుల పరిస్థితి కూడ ఇలాగే ఉన్నది. అన్నిరకాల అభివృధ్ధులకు, విజయాలకు మూలం ఈ ఖుర్‌ఆన్ షరీఫ్‌యే అని, దీనికి అనుగుణముగానే మనం జీవితం గడపాలని వారికి తెలుసు. కాని వారికి ఈ విషయంలో ఏ మాత్రం పట్టింపు ఉండదు. " అన్ని తెలిసిన కూడ వారు ఖుర్‌ఆన్ కరీం ఆదేశాలను గూర్చి పట్టించుకోరు. మరల ఇలా తెలిపారు. " ఒక వ్యక్తి ఎంతో సానుభూతితో, శ్రేయస్సును కోరుతూ " అనగా తమ ఉదాహరణను వారు (అ) ఇస్తున్నారు. నేను సానుభూతితో, శ్రేయస్సును కోరుతూ మిమ్ము ఆహ్వానిస్తున్నాను. " కేవలం సానుభూతియే కాకుండా అల్లాహ్ తాలా ఆదేశంతో, విశ్వాసంతో ఇటు వైపు ఆహ్వానిస్తున్నాను. అందుకు ఆహ్వానించువారిని మోసగాడు, అసత్యుడు అని పేరుపెడుతున్నారు. " మరల ఇలా తెలిపారు. " ఈ జాతిపై ఇంత కంటే దయనీయ స్థితి ఏముంటుంది?. "**(మల్ఫూజాత్ సంపుటి 7, పేజి 181-182, ఎడిషన్ 1984)**

మరల ఇలా తెలిపారు. ముసల్మానులు చేయవలసిన పని ఏమిటనగా, ఇప్పుడు కూడ వారు ఆ చెలిమను (ఖుర్‌ఆన్‌ను) వైభవంతమైన అనుగ్రహముగా భావించి, గౌరవించవలెను. గౌరవించడం అనగా అట్టి బోధనలకు అనుగుణముగా నడుచుకోవలెను. ఆ తరువాత చూడండి! అల్లాహ్ తాలా ఎలా ఈ కష్టాలను, ఇబ్బందులను దూరం చేస్తాడో!.

ముసల్మానులు అర్థం చేసుకుంటే ఎంత బాగుంగునో!. అల్లాహ్ తాలా వారి కోసం ఒక సన్మార్గంను ఏర్పాటు చేశాడని అర్థం చేసుకోని, అట్టి మార్గంపై నడిస్తూ ప్రయోజం పొందినచో ఎంత బాగుండునో!. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ వన్నియు అనగా ముసల్మానులలో తలెత్తుతున్న చెడులన్ని, తలెత్తడానికి గల కారణం వారు విశ్వసించక పోవడం, ఖుర్‌ఆన్ బోధనలను అనుసరించక పోవడం. వారు ఖుర్‌ఆన్ కరీంను వదిలివేశారు. కేవలం పేరుకే వాగ్దానం చేస్తున్నారు. పేరుకు మాత్రమే చేతులతో పట్టుకున్నారు. ఆచరణ విషయానికి వచ్చినచో వారు విడిచి పెట్టారు. అహ్మదీయుల కొరకు వారు ఖుర్‌ఆన్ కరీంను అడ్డుకుంటున్నారు. వీరు చదవకూడదు అని అంటున్నారు. పాకిస్తాన్‌లో ఖుర్‌ఆన్ కరీంపై నిబంధన గలదు. చదవకూడదు. వారు స్వయముగా ఖుర్‌ఆన్ బోధనలను అనుసరించరు. పైగా మనమే అనుసరించమని ప్రచారం చేస్తుంటారు. కాని వారు ఖుర్‌ఆన్ కరీం బోధనలను మన మనస్సులో నుండి తీసివేయలేరు. ఎంత బల ప్రయోగం చేసినా కూడ. ఆ అభిమానమును మన మనస్సులో నుండి తీసివేయలేరు. కావున అహ్మదీయులమైన మనం ఇటు వైపు ప్రత్యేకించి శ్రద్ధను చూపవలసి ఉన్నది. ఈ ఖుర్‌ఆన్ కరీం బోధనలను మర్చిపోవడం వలన, విడిచి పెట్టడం వలన, అర్థమయ్యేలా చెప్పేవారి మాటలను వినక పోవడం వలన ఏర్పడిన వారి పరిస్థితులను, వారికి ఏం జరుగుతుందో మనం చూస్తూనే ఉన్నాము. నలువైపుల ఆందోళనకర, అశాంతికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. కావున వారు ఆలోచించాలి, అర్థం చేసుకోవాలి. మరియు ఖుర్‌ఆన్ కరీంను మార్గదర్శకపు చెలిమగా భావించినచో, అట్టి ఆదేశాలకు అనుగుణముగా తప్పకుండా ఆచరించాలి.

మరొక కథనములో ఇలా గలదు. హ్రజత్ సుహైబ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే ఖుర్‌ఆన్ కరీం నిషేదాలను ఆచరణాత్మకముగా ధర్మబద్ధమైనవిగా అర్థం చేసుకుంటాడో అతడికి ఖుర్‌ఆన్‌పై ఎలాంటి విశ్వాసం లేదు. **(సునన్ తిర్మిజి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్‌ఆన్, అన్ రసూలుల్లాహ్ (స) బాబ్ మన్ ఖరఅల్ ఖుర్‌ఆన్... హదీస్ 2918)**

అనగా అల్లాహ్ తాలా ఏ వస్తువులనైతే నిషేదించాడో వాటిని లెక్కచేయలేదు. ఖుర్‌ఆన్ కరీంలో ఉన్నటు వంటి ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోనప్పుడు అలాంటి వ్యక్తి లక్షల సార్లు తనకు తాను ముసల్మానుడిని అని చెప్పుకున్నా కూడ అతని అట్టి విశ్వాసం పసలేనిదే అవుతుంది. కేవలం ప్రకటన అనే చెప్పుకోవచ్చును. అలాంటి వారిని అల్లాహ్ తాలా కూడ పట్టించుకోడు. ఇలాంటి వారే ఇతరులకు నష్టాన్ని కల్గిస్తుంటారు. ఎందుకనగా వారు అల్లాహ్ తాలా నుండి దూరమైపోయారు. నేను ముందుగా ఉదాహరించినట్లుగా వారు ఇతరుల హక్కులను హరించివేస్తుంటారు. ప్రపంచంలో నేడు ముసల్మానుల పరిస్థితి కూడ ఇలాగే ఉన్నది. చక్రవర్తులు, నాయకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు. ఒకరు మరొకరితో పోరాడుతున్నారు. ముసల్మానులే ముసల్మానులను చంపుకుంటున్నారు. ఒకరు మరొకరిని చంపుతున్నారు. కల్మా చదివేవారే మరొక కల్మా చదివేవారిని చంపుతున్నారు. కావున ఇలాంటి వాటి నుండి తప్పకుండా దూరంగ ఉండడం కోసం వీరు ఖుర్‌ఆన్ కరీం యొక్క సరైన మార్గదర్శకాలను తెలుసుకోవాలి. నేటి కాలంలో అందరి కంటే ఎక్కువ బాధ్యత అహ్మదీయులపై గలదు. అహ్మదియ ముసల్మానులు ముందుగా ఆచరించి చూపాలి. అప్పుడే ముస్లిమేతర ప్రపంచీకులు అహ్మదీయుల నడవడికను చూస్తారు, ఫలితముగా ఇస్లామీయ నిజమైన బోధనలు ఏమిటో, ఖుర్‌ఆన్ కరీం ఆదేశాలు ఏమిటో వారికి కూడ అర్థమవుతాయి. శాంతి, సామరస్యతలు, ప్రేమాభిమానాలతో కూడిన

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 21 - 28 AUG 2025, Issue No 34 - 35

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

బోధనలు. సమాజంలో సోదరభావాన్ని నెలకొల్పునట్టి ఆదేశాలు. దేవుని దాసుల హక్కులను గూర్చిన ఆదేశాలు, కావున ఇటు వైపు అహ్మదీయ ముస్లింలు చాలా ఎక్కువగా శ్రద్దను చూపించవలసిన అవసరం ఉన్నది.

రమజాన్ మాసంలో ఖుర్ఆన్ కరీం పారాయణం చేసినప్పుడు వీటిని గూర్చి పరిశీలించాలి. ఆపై ఈ బోధనలను నిరంతరం కొనసాగించడం కోసం సంవత్సరం మొత్తం ప్రయత్నిస్తూనే ఉండాలి.

ఒక కథనములో ఇలా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆధారం చేసుకోని ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. (తర్మిజిలో " హజ్రత్ అలీ రజి" ఉల్లేఖించినట్లు, జామిఅఉల్ ఉసూల్‌లో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఉల్లేఖించినట్లు గలదు.) జిబ్రాయిల్ అలైహిస్సలాం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చాడు. ఇలా తెలిపాడు. అతి సమీపంలో చాలా విపత్తులు పుట్టుకొచ్చును. అయితే ఆ విపత్తులను ఎలా దూరం చేయగలము అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఓ జిబ్రాయిల్! హుజూర్ (స) జిబ్రాయిల్‌ను అడిగారు. అందుకు జిబ్రాయిల్ ఇలా తెలిపాడు. ఆ విపత్తుల నుండి రక్షించబడుటకు ఉన్న ఏకైక మార్గం దైవగ్రంథం. **(జామిఅ తిర్మిజి, అబువాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ మా జాఅ ఫి ఫజలుల్ ఖుర్ఆన్, హదీస్ 2906)(జామిఅఉల్ ఉసూల్ సంపుటి 8, పేజి 346, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

నేను ముందుగా తెల్పినట్లుగా మనం తమను తాము మరియు తమ సంతానంను కాపాడుకోవడం కోసం అల్లాహ్ యొక్క గ్రంథము వైపు శ్రద్ద చూపించ వలసిన అవసరం తప్పకుండా ఉన్నది. అప్పుడే మనం మార్గదర్శకం పొందగలము. విపత్తులు, ఉపద్రవాల నుండి సురక్షితముగా ఉండగలము. అంతేగాకా అల్లాహ్ తాలా మనకోసం అవతరింపజేసిన ఆయా ఆదేశాలను కూడ స్పష్టముగా అర్థం చేసుకోగలము.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకానొక సందర్భములో ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీంను బహిరంగముగా పారాయణం చేయువారు, బహిరంగముగా దానధర్మములు చేసినవారిగా, ఖుర్ఆన్ కరీంను మౌనంగా పారాయణం చేయువారు, గోప్యముగా దానధర్మాలు చేసిన వారిగా పోలి ఉండేదరు. **(సునన్ తిర్మిజి కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్ అన్ రసూలుల్లాహ్ (స) బాబ్ మన్ ఖరఅల్ ఖుర్ఆన్.... హదీస్ 2919)** కావున ఒక కథనములో దానధర్మాలు ఆపదలను, ప్రమాధాలను, విపత్తులను దూరం చేస్తాయి మరియు వాటిని దాటవేస్తాయి అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. **(సునన్ తిర్మిజి కితాబుజ్జకాత్ అన్ రసూలుల్లాహ్ బాబ్ మా జాఅ ఫి ఫజలు సదకతి హదీస్ 664)** మొత్తానికి ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయడం, అర్థం చేసుకుంటూ పారాయణం చేయడం దానధర్మంగా స్వీకరించబడుతుంది. తత్ఫలితముగా కల్లుశుభముల వలన అన్ని రకాల విపత్తుల నుండి మానవుడు రక్షించబడుతాడు.

నిజానికి నేడు ప్రపంచాన్ని నలువైపుల నుండి దుష్టత్వములు చుట్టు ముట్టాయి. విపత్తులు, ఉపద్రవాలు చుట్టు ముట్టాయి. కావున మనం ఈ ధర్మ కార్యమును ఎల్లప్పుడు కొనసాగిస్తూనే ఉండాలి. ఖుర్ఆన్ కరీం పారాయణంను నిరంతరం కొనసాగిస్తూనే ఉండాలి. బహిరంగముగా, అంతర్గతముగా పారాయణం చేస్తుండాలి. తమను ఈ విపత్తుల నుండి , కష్టాల నుండి కాపాడుకోవాలి. అల్లాహ్ తాలా తెల్పినట్లుగా ఆయా బోధనలనుకూడ అనుసరించు వారము కావలెను.

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. కేవలం ఇద్దరు వ్యక్తుల విషయంలో ఈర్ష్య అనగా ఇతరులకు నష్టం కల్గించకుండా, ప్రశంసించదగినట్లుగా ఉండునట్టి అసూయ చెంద వచ్చును. ఒకరు అల్లాహ్ తాలా ఖుర్ఆన్ పరిజ్ఞానంను అనుగ్రహించిన వ్యక్తి. అతడు రాత్రింభవళ్ళు ఖుర్ఆన్ పారాయణం చేస్తుంటాడు. అతనిని చూసి ఈర్ష్య పడేవారు బహుశా! నాకు కూడ ఖుర్ఆన్ పారాయణం తెలిసినచో ఎంత బాగుండునో. అతని వలే నేను కూడ పారాయణం చేసేవాడిని కదా! అని ఆలోచిస్తాడు. మరొకరు అల్లాహ్ తాలా సంపధ అనుగ్రహించి వ్యక్తి. అతడు ఆ సంపధను ఖర్చు చేయు చోటనే ఖర్చు చేస్తుంటాడు. అతనిని చూసి ఈర్ష్య పడే వారు బహుశా ! నా వద్ద కూడ సంపద ఉన్నచో అతడు ఖర్చు చేసినట్లుగా నేను కూడ అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసేవాడిని కదా అని ఆలోచించును. **(సహి బుఖారిచ కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్ , బాబ్ అఘ్‌తిబాత్ సహేబుల్ ఖుర్ఆన్.... హదీస్ 5026)**

ఇక ఖుర్ఆన్‌ను పారాయణం చేయు విషయానికి వచ్చినచో కొన్ని పద్దతులు ఉన్నాయి. ఖుర్ఆన్ కరీంను పారాయణం చేస్తుండగా ఈర్ష్య పడేవారు కేవలం పారాయణం చేయడం వలన మాత్రమే ఈర్ష్య పడదు. నిజానికి పారాయణం చేయు వ్యక్తి పారాయణంతో పాటు ఆచరిస్తున్నాడు అని తెలుసుకున్నప్పుడు ఈర్ష్య పడును. వినే వ్యక్తికి అప్పుడే ఈర్ష్య కల్గుతుంది. అందుకే బహుశా నేను కూడ పారాయణం చేసినచో, ఖుర్ఆన్ కరీంను అతని వలే అర్థం చేసుకోని, ఆపై ఆచరించినచో బాగుండేది కదా! అని ఆలోచించును.

అదే విధముగా హదీస్‌లో తెల్పినట్లుగా సంపధ విషయంలో కూడ ఈర్ష్య పడును. ఈ విషయాన్ని గూర్చి సంక్షిప్తముగా తెలియజేస్తాను. కొంత మంది ప్రజలు చందాల అవసరం ఎందుకు ఉంటుంది? అని అడుగుతుంటారు.

అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలోనే ఇలా తెలిపాడు. ఆర్థిక త్యాగాలు చేయండి. ఇవి తప్పనిసరి చేయాలి. ఆర్థిక త్యాగాలు చేసేవారిని చూసి ప్రజలు ఈర్ష్య పడుడతారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైంహి వసల్లం గారే తెలియజేశారు. కావున ఇది చాలా ప్రాధాన్యతను కల్గి యున్నది. మనం శ్రద్ధతో ఖుర్ఆన్ కరీంను పఠించినచో, కొంత మంది మనస్సులో ఉద్భవించునట్టి ఈ ప్రశ్నకు అనగా ఆర్థిక త్యాగాలు చేయమని ఎందుకు ప్రోత్సహిస్తుంటారు? కు ఎందుకు చేయాలి అనే సమాధానం అక్కడి నుండి లభిస్తుంది. ఇది అల్లాహ్ తాలా యొక్క ఆదేశం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే ఖుర్ఆన్ కరీంను మధురంగా, అర్థం చేసుకుంటూ పారాయణం చేయడో అతనికి మాతో ఎలాంటి సంబంధం లేదు. **(సునన్ అబీ దవూద్, కితాబుల్ తఫ్రీహ్ బాబ్ ఇస్తజాబు తర్తీలు... హదీస్ 1469)** కావున మధుర స్వరంతో పారాయణం చేయడం, అర్థం చేసుకుంటూ పారాయణం చేయడం, నెమ్మది నెమ్మదిగా పారాయణం చేయడం, భావాన్ని గ్రహిస్తూ పారాయణం చేయడం కూడ అవసరమే.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. " మానవుడు ఖుర్ఆన్ షరీఫ్‌ను అధికముగా పారాయణం చేయవలెను. ఈ క్రమంలో దుఆ స్థితి వచ్చినచో దుఆ చేయవలెను. " అర్థం చేసుకుంటూ పారాయణం చేయడం అంటే ఇలా. దుఆ సూక్తి వచ్చినచో దుఆ చేయవలెను. " ఆ దుఆలో యాచించ బడినట్లుగా స్వయముగా కూడ అదే దుఆను యాచించవలెను. " ఖుర్ఆన్ కరీంలో దుఆలు ఉంటాయి. ఆ స్థానంలో దుఆలు చేయాలి. ఖుర్ఆన్ షరీఫ్‌లో చాలా దుఆలు ఉన్నాయి. ప్రవక్తలు చేసిన దుఆలు. ఆయా దుఆలలో వారు అల్లాహ్ తాలాను యాచించిన వాటిని మానవులు కూడ ఓ అల్లాహ్ తాలా నాకు వీటిని అనుగ్రహించుము అని యాచించవలెను. మరల ఇలా తెలిపారు. " ఎక్కడైతే శిక్షను గూర్చి ప్రస్తావన వచ్చునో అక్కడ ఏ చెడుల వలన ఆ జాతిని శిక్షించడం జరిగిందో, ఆయా చెడుల నుండి అభయమును కోరుకోవలెను. "

**(మల్ఫూజాత్ సంపుటి 6, పేజి 265-266, ఎడిషన్ 1984)**

వివిధ జాతులు ఏయే చెడు అలవాట్లను అలవర్చుకోవడం వలన అల్లాహ్ తాలాతో శిక్షించబడ్డాయి అనే ప్రస్తావన ఖుర్ఆన్‌లో గలదు. ఇలాంటి సందర్భము వచ్చినప్పుడు మానవుడు అస్తఘ్‌ఫార్‌లు చేయాలి, ఆయా చెడుల నుండి దూరంగా ఉండుటకు ప్రయత్నించాలి. మనం ఇలా చేసినప్పుడే అనేక రకాల చెడుల నుండి మనలను మనం కాపాడుకోగల్గుతాము.

నేటి కాలంలో ఈ పాశ్చాత్య వాతవరణంకు ప్రభావితం కావడం వలన మన మేదడులలో కూడ తప్పుడు ఆలోచలు వస్తుంటాయి. మనలో కొంత మంది చెడు అలవాట్లకు గురైనారు. మనం ఖుర్ఆన్ కరీంను పారాయణం చేసినప్పుడు, అస్తఘ్‌ఫార్ చదివినప్పుడు, చెడుల నుండి దూరం ఉండుటకు ప్రయత్నించినప్పుడు మన జీవితాలు చక్కబడుతాయి. మనం ఆయా చెడుల నుండి కాపాడబడుతాము. మరల ఇలా తెలిపారు. జాతులను నాశనం చేసినట్లు వంటి చెడు కృత్యాల నుండి దూరంగా ఉండండి.

హుజూర్ (అ) ఇలా తెలిపారు: " దైవ గ్రంథముతో మమేకం చేయునట్టి దైవవాణి సహాయం లేకుండా చేయునట్టి వ్యూహం, అది ఒక వ్యక్తి యొక్క అభిప్రాయముగా చెప్పవచ్చుదను. అది కొన్నిసార్లు ఫలించకపోవచ్చును. అలాంటి అభిప్రాయాలకు అహదీస్‌లు వ్యతిరేకముగా ఉన్నచో వాటిని దురాచారాలుగా చెప్పవచ్చును. అసంప్రదాయాలు, దురాచారల నుండి దూరంగా ఉండడం ఉత్తమం. వాటి ద్వార నెమ్మది నెమ్మదిగా అన్యారాధన భావజాలం మొదలవుతుంది. ఉత్తమమైన విధానం ఏమిటనగా, వచ్చిరాని జపాలు చేసుకుంటూ ఉండేబదులు ఆ సమయాన్నే ఖుర్ఆన్ కరీం పారాణయం కొరకు వెచ్చించవచ్చును. " ఎలాంటి జపాలు చేయాలి? అని ప్రజలు ప్రశ్నిస్తుంటారు. ఫలాన జపం చేయవచ్చునా? మాకు ఏదైన జపంను నేర్పించండి అని అడుగుతారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం పారాయణం చేయడం, అర్థం చేసుకోవడం ఎంతో ఉత్తమం. మరల ప్రజలు ఎలాంటి దుఆలు చేయాలి? ఏ విధమైన జపాలు చేయాలి? అని ప్రశ్నిస్తుంటారు. హుజూర్ (అ) ఇలా ఉపదేశించారు. ఖుర్ఆన్ కరీంనే శ్రద్ధతో పారాయణం చేయండి. ఫలితముగా మీరు అనేక చెడుల నుండి, అసభ్యకర మాటల నుండి, బాధల నుండి కాపాడబడుతావు. మీకు అల్లాహ్ తాలా యొక్క మార్గదర్శకంను గూర్చిన అవగాహన కల్గుతుంది. అల్లాహ్ తాలా యొక్క ఆదేశాలను గూర్చి తెలుస్తుంది. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలాయే ఖుర్ఆన్ కరీంలో ఆదేశాలను అవతరించాడు.

(7వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz